THE ANDHRA PATRIKA - MADRAS.
ఉత్తమ శైవ మత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ 1-5-0
ఆంధ్ర గ్రంథ మాల
పోస్టు బాక్సు 212, మద రాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీ మద్భగవద్గీత
వ్యాఖ్యాన కర్త:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38 సంచిక 305 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO శనివారం 9-2-1952 వెల 1 అణా హాలి 0 1-2

మద్రాసు మంత్రివర్గ రాజీనామాకు గవర్నరు అంగీకారం

'ఏ' తరగతి రాష్ట్రాల గవర్నర్లు అందరి రాజీనామా

త్వరలోనే కొత్తవారి నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: దేశంలో అన్ని రాష్ట్రాల గవర్నర్లు తమ పదవులకు—రాజీనామాలను మాజీవాణీగా ఇవ్వనున్నట్లు ఇక్కడి వెల్వడుతున్నారు అదీకాక ఇప్పుడు వున్న గవర్నర్లలో ఏ ఒక్కరిద్దరో తప్ప, తక్కినవారు అందరి స్థానే కొత్త గవర్నర్లను నియమించడంకూడా సంభవమని తెలుస్తున్నది

రాష్ట్రాలకు గవర్నర్లను నియమించవలసింది, రాజ్యాంగరీత్యా అధ్యక్షుడే అయినా, ఈ వ్యవహారం అంతా అతనిపేరిట ప్రధాన మంత్రిమీదుగా జరిగిపోతుంది ప్రస్తుతం వున్న గవర్నర్లలో బెంగాలు, అస్సాం గవర్నర్లు తప్ప తక్కినవారంతా రాజ్యాంగం బట్టి కొన్ని శాస్త్రీయపు సేవ్పాట్లను పురస్కరించుకొని అధికారంలో వున్నారు ఆ ఏర్పాట్లప్రకారం, రాష్ట్రపతి ఇంకో కొత్త గవర్నరును నియమించే అంతవరకు, ఈ పాత గవర్నర్లు అధికారంలో వుంటారు అయితే, ప్రస్తుతం దేశంలో కేంద్రంలో సేమి, రాష్ట్రాలలో సేమి, అధికారంలో వున్న ప్రభుత్వాలు గూడా శాస్త్రీయమైనవే గనుక, ఎన్నికలు జరిగి, రాజ్యాంగం సమగ్రంగా అమలులోకి వచ్చిన అనంతరం రాష్ట్రపతి మళ్లీ కొత్త గవర్నర్లను నియమించవలసి వుంటుందని రాజ్యాంగవేత్తలు అంటున్నారు

అదీకాక, ఇప్పుడు వున్న ఈ గవర్నర్లలో—ఒక్క అస్సాం, పశ్చిమ బెంగాల్ గవర్నర్లు మాత్రం రాష్ట్రపతి చేత నియమితులైనారు అందువల్ల వీరు తప్ప తక్కిన గవర్నర్లందరూ కొత్త గవర్నర్ల నియామకం జరగ్గానే, సహజంగా వైదొలగిపోవలసి వుంటుంది వీరి ఉనికి ఒక విధంగా ప్రస్తుతపు పార్లమెంటు లాంటిది కొత్త పార్లమెంటు సమావేశపరచబడగానే ఇది రద్దయిపోవలసివున్నట్లే కొత్త గవర్నర్లు రాగానే ఈ పాత గవర్నర్లు గూడా వైదొలగిపోతారు అందువల్ల ఇప్పుడు వీరు ఇచ్చిన రాజీనామాలకు పెద్ద ప్రాముఖ్యం ఏమీలేదు వట్టి మర్యాదకోసంగా ఇచ్చినవేనని చెప్పవలసివుంటుంది

పోతే, అస్సాం, పశ్చిమబెంగాలు గవర్నర్ల విషయంలో వీరు మామూలుగా అయితే, ఐదు సంవత్సరాలు అధికారంలో వుండవలసి వున్నా, భారత రిపబ్లిక్ శాస్త్రీయ రాష్ట్రపతిచేత నియమితులైనారుగనుక, వీరు గూడా తమ పదవులకు రాజీనామాలను అందజేసివున్నట్లు తెలుస్తున్నది

మద్రాసు గవర్నర్ భావనగర్ మహారాజా కొన్ని వేలల క్రితమే, తమ ఈ భాగ్యతేలనుంచి తప్పించవలసిందని కోరివున్నట్లు తెలుస్తున్నది

హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు

కాంగ్రెస్‌పార్టీ నాయకునిగా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికకాగల సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి7 హైదరాబాదు రెవెన్యూ, విద్యామంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు హైదరాబాదు శాసనసభలో కాంగ్రెసు నాయకుడుగా ఎన్నుకోబడడం ఇంచుమించు నిశ్చయమైనట్లే ఇప్పుడు కనబడుతున్నదని నమ్మకంగా తెలుస్తున్నది

ప్రజా కాంగ్రెసు అధ్యక్షుడు డి. జి నిందూగారుకూడ మంత్రివర్గంలో చేరుతారని నిశ్చయించబడుతున్నది బహుశా ఆయన హోంశాఖ తీసుకోవచ్చు మంత్రిగాఉంటూకూడ ఆయన యథాప్రకారం ప్రజా కాంగ్రెసు అగ్రతపదవినికూడ నిర్వహిస్తూ వేవుంటారట ఈ నిర్ణయానికి రావడానికి కాంగ్రెసు అగ్రనాయకులకు తెలంగాణలోని విచిత్రమైన పరిస్థితి కొంతకారణమై ఉంటుందని అభిజ్ఞవర్గాల వారన్నారు

నాయకుని ఎన్నిక ఈ నెల 11 వ తేదీనాడు కాంగ్రెసు శాసనసభ పార్టీ సమావేశంలో జరిగిపోతుంది మంత్రివర పథ్యులపేర్లను సెహబూగారికి తెలియజేయడానికి పార్టీ నాయకుడున్ను, ప్రజా కాంగ్రెసు అధ్యక్షుడున్ను 20 వ తేదీకి ఢిల్లీ వెళుతారు

మంత్రివర్గంలో బహుశా 11 మంది వుంటారు అందులో ఒక హరిజనునికీ, ఒక ముస్లిముకూ స్థానమివ్వబడుతుంది మంత్రివర్గంలో 11 మంది కంటే తక్కువ ఉండేయెడల ఉపమంత్రులో, లేదా పార్లమెంటరీ కార్యదర్శులోకూడ నియమింపబడవచ్చు

కొత్త మంత్రివర్గంలో ఇప్పటి వలుగురు కాంగ్రెసు మంత్రులూ ఉంటారు మిగిలిన స్థానాలకు కొండా వెంకటరంగారెడ్డి డాక్టరు జి యస్ మేల్కోటే, డాక్టరు చెన్నారెడ్డి, విరూపాక్షప్ప, అన్నారావు, బాబూరావు గోపాలాచారి, నవాబ్ మెహిదీనవాజ్ జంగ్, ఆదిగారామస్వామి (హరిజన్) గార్ల పేర్లు బాహాటంగా వినిపిస్తున్నాయి కాసనసభ స్పీకరుపదవి కాశీనాథరావు వైద్యగారికి లభించే టట్లున్నది

పార్లమెంటుకు కేంద్ర పరిశ్రమల మంత్రిఎన్నిక

బొంబాయి, ఫిబ్రవరి 7: భారత ప్రభుత్వపు వాణిజ్య, పరిశ్రమలమంత్రి హరికృష్ణ మెహతాజీ కటక్ నుంచి పార్లమెంటుకు ఎన్నిక అయినట్లు నేడు అధికారికంగా ప్రకటించబడ్డది కమ్యూనిస్టు ప్రత్యర్థి వైద్యనాథ్ రథ కన్నా ఆయనకు 50 వేల వోట్లు ఎక్కువగా వచ్చినవి

పశ్చిమ బెంగాల్ నుంచి ప్రస్తుత పార్లమెంట్ సభ్యుడు అతుల్ చంద్ర గుహకూడా కొత్త పార్లమెంటుకు ఎన్నిక అయినారు రాజస్థాన్‌లో మాజీమంత్రి జోధ్రాజ్ కౌశిక్ తిరపున ఎన్నిక అయినారు

ఈవేళ ఈ కిందివారు పార్లమెంటుకు ఎన్నిక అయినారు వీరంతా కాంగ్రెసువారే

ఒరిస్సా-హరేకృష్ణ మెహతాజీ, బీహార్-కైలాసపతిసింగ్, పశ్చిమ బెంగాల్ అతుల్ చంద్రగుహ, పంజాబ్-సర్దార్ అత్మాసింగ్ జామ్‌ధారీ; రాజస్థాన్ జోధ్రాజ్

దక్షిణ మాన్‌భూమ్-థాల్ భూం ద్విసభ్యనియోజక స్థానం నుంచి లోక్ సేవక సంఘ అభ్యర్థులయిన భజహరి మహతో, చైతిక్ మంఝీ నేడు పార్లమెంటుకు ఎన్నిక అయినారు

ఇరాన్‌లోని అమెరికా సమాచార కార్యాలయాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 7: ఇరాన్ ప్రభుత్వం కోరికపై ఇరాన్‌లోని తమ రాష్ట్రీయ సమాచార కార్యాలయాలను మూసివేయడానికి అమెరికా ప్రభుత్వం నిశ్చయించిందని విదేశాంగ శాఖ ప్రతినిధి మైఖేల్ మాక్డొనాల్డ్ ప్రకటించాడు

ఇప్పటి ముఖ్యమంత్రితో అజ్ఞాయిషీ ప్రభుత్వం

ఓడిపోయిన అయిదుగురు మంత్రులకు మాత్రం స్థానంలేదు

మద్రాసు, ఫిబ్రవరి 8 ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజాగారు తమ, తమ మంత్రుల రాజీనామాలను నేటి సాయంత్రం 3 45 గంటలకు గవర్నరుకు సమర్పించారు గవర్నరుగారు ఈ రాజీనామాలను అంగీకరించి, కొత్త మంత్రివర్గాన్ని తక్షణం ఏర్పాటుచేసే సావకాశం లేనందున ఎన్నికల్లో నెగ్గిన మంత్రులతో ఒక అజ్ఞాయిషీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి నిర్వహించవలసిందని కుమారస్వామిరాజాగారిని కోరారు కుమారస్వామిరాజాగారి రాజీనామా గాక మిగతా మంత్రులు శ్రీ గోపాలరెడ్డి, చంద్రమౌళి, వెంకట్రావు, భక్తవత్సలం, మాధవమీనన్ రాజీనామాలను అంగీకరించారు

గవర్నరు కార్యదర్శి ప్రకటన

రాజభవనంలో గవర్నరుగారి కార్యదర్శి శ్రీ సాంబమూర్తిగారు యీల్లా ప్రకటించారు

"ఈవేళ 8-45 గంటలకు ఘనతవహించినటువంటి గవర్నరుగారి ని ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజాగారు సందర్శించి ఎన్నికల ఫలితాలవల తివయొక్క, తివ సహచరుల యొక్క రాజీనామాలను సమర్పించాలని తిలంచామన్నారు గవర్నరుగారికి ముఖ్యమంత్రి తమయొక్క తమ సహచరులయొక్క రాజీనామాలను ఆ ప్రకారంగా సమర్పించారు

గవర్నరుగారు ముఖ్యమంత్రియొక్క వారి సహచరులయొక్క ఉద్దేశ్యాన్ని హర్షిస్తూ తక్షణమే పరోక్ష మంత్రివర్గ నిర్మాణము సాధ్యంకాదు గనుక యీ సంగతి సందర్భాలన్నీ భారత రిపబ్లిక్ అధ్యక్షులకు నివేదిస్తామన్నారు కాని వారి దగ్గరనుండి సమాధానం వచ్చేలోపున ఒక విధమైన అజ్ఞాయిషీ ప్రభుత్వం అవసరమని అభిప్రాయపడ్డారు పరిస్థితులు పునః ఆలోచించేలోపున ప్రస్తుత ముఖ్యమంత్రే అజ్ఞాయిషీ ప్రభుత్వ అధిపతిగా నుండాలని గవర్నరుగారు కోరారు ఓడిపోయిన మంత్రుల రాజీనామాలను మటుకు అంగీకరిస్తామంటూ ప్రస్తుతానికి శేషించిన మంత్రులతో ముఖ్యమంత్రి వ్యవహరించాలని కోరారు

ముఖ్యమంత్రి ప్రకటన

గవర్నరుగారిని సందర్శించిన అనంతరం ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజాగారు ఈ ప్రకటన చేశారు

ఈ మధ్యన జరిగిన ఎన్నికల ఫలితాలవల్ల మదరాసు మంత్రివర్గంలోని నేను, నా సహచరులు మా పదవులకు రాజీనామాలు యివ్వటం అవసరమని తలచి గవర్నరుగారికి రాజీనామాలను సమర్పించాము అయితే మరోవిధమైన ఏర్పాటు జరిగేవరకు పరిపాలన జరుగవలసిన అవసరాన్ని వారు మా చించారు ఈ ఏర్పాటు ప్రస్తుతానికి ఒక విధమైన అజ్ఞాయిషీ ప్రభుత్వం ఏర్పాటుచేయుట వల్ల నే సంభవం ఇతర ఏర్పాట్లు చేసుకు నేలోపల యిప్పుడుంటే అజ్ఞాయిషీ ప్రభుత్వానికి [illegible] మని గవర్నరుగారు కోరారు ఎన్నికలలో ఓడిపోయిన నా సహచరమంత్రుల రాజీనామాలను వారు అంగీకరించారు గవర్నరుగారు శేషించిన నా సహచరులతో అజ్ఞాయిషీ ప్రభుత్వాన్ని కొనసాగించవలసిందని కోరినందున ప్రస్తుతానికి నేను అంగీకరించాను కొత్తవిధానాలేమీ లేకుండా నిత్యపరిపాలనా కార్యక్రమానికి సంబంధించిన వ్యవహారాలను మాత్రమే యీ అజ్ఞాయిషీ ప్రభుత్వం చూస్తూఉంటుంది

రాజ భవనానికి మంత్రుల రాక

రాజ భవనానికి సరిగ్గా 8 45 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ పూసపాటి కుమారస్వామిరాజాగారు విచ్చేశారు తమ వారి మంత్రులు శ్రీ యం తులసీ, యల్ ఎలోమ్ విక్టోరియా ఏ బి శెట్టి, కే మాధవమీనన్, కళా వెంకట్రావు, కల్లూరి చంద్రమౌళి, పి పెరుమాళుస్వామిరెడ్డి బెజవాడ గోపాలరెడ్డి హోలమార్వి పీతారామరెడ్డి, బి పరమేశ్వరన్ యం భక్తవత్సలంగార్లు వచ్చారు వారిని గవర్నరుగారి కార్యదర్శులు హెచ్ సాంబమూర్తి మేజరు సి జి రెడ్డిగార్లు స్వాగతమిచ్చి లోపలికి తీసుకపోయారు గవర్నరుగారు మంత్రుల గౌరవార్థం విడ్కోలువిందు చేశారు

మంత్రులకు వీడ్కోలు

మద్రాసు, ఫిబ్రవరి 8 మద్రాసు ముఖ్య మంత్రి పూసపాటి కుమారస్వామి రాజా, ఇతర మంత్రులబద్ధ ప్రభుత్వ కార్యదర్శులు నేడు సెలవు తీసుకున్నారు మంత్రులు 8 గంటల ప్రాంతంలో సెక్రటేరియట్‌లో బయలుదేరివచ్చారు అనేకమంది వీడ్కోలు ఇచ్చారు

కాంగ్రెసేతర వర్గాల మంతనాలు

మదరాసు, ఫిబ్రవరి 8: మదరాసు రాష్ట్రంలో కాంగ్రెసేతర మంత్రివర్గ నిర్మాణానికి సుముఖులుగా నున్న వర్గాలవారు తమపక్షమున బలపరుచుకోవేందుకు మంతనాలు సాగిస్తూనే యున్నారు ముస్లింలీగ నాయకుడు మహ్మద్ ఇస్మేలుగారు, రీయన్ బి ఆదిత్యన్‌గారిని కలుసుకొని కాంగ్రెసేతర మంత్రివర్గ స్థాపనవిషయంలో లీగువర్గాలవారు సహకరింపగలరని తెలిపారని తెలుస్తోంది ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజాగారిని ఓడించిన శ్రీ డి కే రాజాగారు ఎన్నికలలో కాంగ్రెసుకు ప్రతికూలంగా నిలిచి విజయంగాంచిన స్వతంత్రులలో అధిక సంఖ్యాకులు కాంగ్రెసులో చేరటానికి విముఖులైయున్నారనే అభిప్రాయం తెలిపియున్నారు

డిటెన్యూల విడుదల సమస్య: రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వ సూచన

పార్లమెంట్‌లో హోంశాఖామంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 "ప్రస్తుతం నిర్బంధంలోఉన్న డిటెన్యూ కేసును పునః పరిశీలించి, ప్రజా భద్రతకు భంగకరమైన విధ్వంసక కార్యాలలో పాల్గొన్నట్లు ఋజువు పరచడానికి తగిన ఆధారాలు లేనివారందరిని విడుదల చేయమని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచిస్తు" న్నట్లు భారత ప్రభుత్వ దేశాంగ శాఖా మంత్రి డాక్టర్ కట్జూ ఈ రోజున పార్లమెంటులో ప్రకటించారు

రాష్ట్ర శాసనసభలకు ఎన్నికైన కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేయమని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడం జరిగిందా అని పార్లమెంటు సభ్యుడు ఎ తోమస్ ప్రశ్నించారు ఆయన ప్రశ్నకు సమాధానంగా డాక్టర్ కట్జూ ఇంకా ఇలా చెప్పారు - "ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద చర్చలు జరపడానికి, నిర్బంధ ఉత్తర్వులను ఉపసంహరించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు సంపూర్ణాధికారం ఉన్నది కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచనలు చేయవలసిన అవసరమేమీ లేదు అయినా భారత ప్రభుత్వం పైవిధంగా రాష్ట్రాలకు సలహా ఇవ్వడానికి నిశ్చయించినది

డిటెన్యూల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వంతో సంతిపరకు ఎట్టి సంప్రదింపులు జరుపవలేదు అయితే మద్రాసు శాసనసభకు ఎన్నికైన శ్రీ టి కాశిరెడ్డిగారిని విడుదలచేయమని కోరుతూ సంటక్కల్లలోని కమ్యూనిస్టుపార్టీ ఒక తంతివార్త పంపినది

"డిటెన్యూలను ఇంకా నిర్బంధంలో ఉంచడానికి ఇండియా అధ్యక్షుని అనుమతి తీసుకోవలసిన అవశ్యకత లేదు కొత్తగా శాసనసభలకు ఎన్నికైన డిటెన్యూల వివరాలు సేకరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూంది"

బట్లర్ - దేశముఖ్ సంప్రతింపులు

లండను, ఫిబ్రవరి 7: భారతప్రభుత్వ ఆర్థికశాఖామంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ గారు స్టెర్లింగు ప్రాంతపు ఆర్థిక సమస్యల గురించి బ్రిటిషు ఆర్థిక శాఖామంత్రి రిఛర్డు బట్లర్‌తో ఈవేళ మళ్లీ 2 గంటలకు పైగా సంప్రతింపులు జరిపారు వీరిరువురు తిరిగి రేపు సమావేశం అవుతారు

9-2-52 తేది గొప్ప విడుదల

రాయల్
సదర్శన్
నటించినది పి కన్నాంబ, పి యు చిన్నప్ప, లలిత, బాలయ్య, యోగమంగలం తదితరులు
దిగువ కేంద్రములలో
రాజమండ్రి శ్రీ కృష్ణా పిక్చర్ పాలెస్ | హోస్పేట విజయలక్ష్మి టాకీస్
పాలకొల్లు విజయలక్ష్మి టాకీస్ | విజయవాడ అశోక్ టాకీస్ రామా టాకీస్
దిగువ కేంద్రాలలో విడుదలకు వేచి యుండండి:
నెల్లూరు, బళ్లారి, మచిలీపట్నం, విజయనగరం, కాకినాడ, చిత్తూరు, తిరుపతి
రాయల్ టాకీ డిస్ట్రిబ్యూటర్సు,
మధురై - బెంగుళూరు - విజయవాడ

మార్చి మాసం మధ్యలో నే హైద్రాబాద్ అసెంబ్లీ సమావేశం

హైదరాబాదు, ఫిబ్రవరి 8 తన నాయకత్వాన నడుస్తున్న ఇప్పటి మంత్రివర్గం మార్చి మొదటివారంలో అధికారంనుంచి తప్పుకొంటుందనీ, వెంటనే ప్రజాప్రభుత్వం అధికారం వహిస్తుందనీ ముఖ్యమంత్రి వెల్లోడీగారు ఇవాళ ఇక్కడ జరిగిన పత్రికావ్రతినిధుల సమావేశంలో చెప్పారు

కొత్త శాసనసభ మార్చి మధ్యలో సమావేశమవుతుందనీ, ఇప్పుడున్న పన్నులప్రకారం 1952-53 సంవత్సరానికి బడ్జెటు తయారవుతున్నదనీ కొత్త ఆర్థికమంత్రి దానిని శాసనసభకు ప్రతిపాదిస్తారనీ పత్రికారులు వివిధ శీర్షికల క్రింద గ్రాంట్లను సుమారు 8 మాసాలకు ఆమోదించి, అటుపిమ్మట పొదుపుగా సంపూర్ణంగా చర్చలు జరిపించి బడ్జెటును ఆమోదిస్తారనీ వెల్లోడీగారు వివరించారు

పదవీచ్యుతుడుగా ఉండడానికి తాను సమ్మతించినట్లుకూడ ఆయన చెప్పారు నా హోదాగా తను విధులేమిటని అడగగా, అవి యింకొకచిత్రంగా నిర్వచింపబడలేదనీ, ముఖ్యంగా హైదరాబాదు ప్రభుత్వానికి సాయపడడం తన ప్రధానవిధి అయివుంటుందనీ ఆయన అన్నారు

కమ్యూనిస్టుపార్టీపై నిషేధాన్ని తీసివేయడంగురించి మాట్లాడుతూ, తమ వద్దఉన్న ఆయుధాలూ వగైరా గాక వారు అప్పగించివేస్తే తప్పకుండా ఆ విషయం యోచిస్తామని ఆయన పునరుద్ఘాటనచేశారు "ఆయుధాలు అప్పగిస్తారనుకోండి వారి కార్యకలాపాలు అరెస్టుచేయకుండా ఉంటారా?" అని అడగగా "అంగుకు నేను పూచీయిస్తాను"నని వెల్లోడీగారు చెప్పారు!

వలుగురు కమ్యూనిస్టు అగ్రనాయకులకు ఇచ్చిన మార్చి మొదటివారంతో ఆఖరవుతున్న పెరోలు గడువును పెంచుతారా అని అడగగా, "అందులో కొందరు శాసనసభకు ఎన్నికై ఉన్నప్పటికీ, సామాన్య న్యాయనిబంధనలకు అతీతులుకాలేరు వారి విధాయకమల్లా, పెరోలుగడువు పూర్తికాగానే, తిరిగి జెయిలుకు వెళ్ళిపోవడమే వారిని విడుదలచేసే విషయం గాని, పెరోలుగడువు పెంచే విషయం గాని ప్రభుత్వం యిదమిత్థంగాయింకా యేమీ అనుకోలేదు"అని ముఖ్యమంత్రి జవాబిచ్చారు

ఆహారపరిస్థితినిగురించి మాట్లాడుతూ, తెలంగాణాలో కొన్ని జిల్లాలయందు ఈసారి ఈ కొన్ని పరగాలు బిగించుకొన్నప్పటికి నిరవధికన్నా ఈసారి ఆహారపరిస్థితి మెరుగుగానే ఉన్నదని చెప్పారు

క్రూడ్ ఆయిల్ యింజన్
వ్యవసాయ ముపకు
పరిక్రమము



'స్టేయర్' పింగిల్ పీలిండర్ క్రూడ్ ఆయిల్ యింజన్లువాడి కూడ్డా యీమధ్య ఎక్కువ అభివృద్ధి వరచబడిన కంబస్టన్ వద్దతిమీద (ప్రి చేంబర్ టర్బులెన్సునిస్తం) పనిచేయును అందువల్ల మానెత్తు వఖర్చగును బాగ పని చేయును మార్కెటులో దొరకు ఎటువంటి రకము డీజెల్ ఆయిల్ అయినను వాడవచ్చును
క్రింది సైజులో దొరకును
టైప్ F 113 T 6/7 హెచ్‌పి 800/850 ఆర్ పి ఎం
టైప్ F 113 S 7/9 హెచ్‌పి 850/1050ఆర్ పి ఎం.
జయమ్స్ ఇంజనీరింగ్ కం
మద్రాసు బెంగుళూరు కోయంబత్తూరు
పిఠాపురం విజయవాడ
శక్తివంతమైనది
నమ్మకమైనది
చాలకాలం మనుపది
పొదుపైనది

శ్రీ రామకోటి సమాజమువారి
కాశీయాత్ర
ప్రయాణము 7-3-52
గంగానది పుష్కరములు సందర్భములో సంపూర్ణ పుత్తరదేశ యాత్రకు రైల్వే కంపెనీ వారివల్ల ప్రత్యేకముగా కేరేజి పర్మిషన్ తీసుకుని యీ యాత్ర ఏర్పాటు చేయడమయినది
ముఖ్యపట్టణములు, ముఖ్య నదులు, సమస్త క్షేత్రములు పూర్తి చేసికుని 50 రోజులలో క్షేమస్థానములు చేరగలము
3-వ క్లాసు టిక్కెటు భోజనముతో సహా మనిషి 1-కి రు 295/-లు 25-2-52 తేదీలోపుగా మనిషి 1-కి రు 25/- పంపించి టిక్కెట్లు రిజర్వు చేసుకొనగోర్తాము
ఈ యాత్రకు శ్రీ శ్రీ కారుణ్యానందస్వాములువారు శ్రీ శ్రీ మాణిక్యం సుబ్బారాయుడుగార్లు అధిపత్యము వహించుచున్నారు
పివిశెట్టి ఆదినారాయణరావు,
కార్యదర్శి,
శ్రీ రామకోటి సమాజం, రాజమండ్రి

గంటల పంచాంగం

ఖర సం॥ మాఘ శు॥ చతుర్దశి
1952 సం॥ ఫిబ్రవరి 9 శనివారం
శు॥ చతుర్దశి రా 8 82 పుష్య 24 0
వర్జ్యం ప 1 0 ల 2–48 కు
శు॥ పూర్ణిమ ఫిబ్రవరి 10 ఆదివారం
ఆ॥పూర్ణిమ తె 5–58 పుష్య ఉ 7–1
వర్జం రా 9 20 ల 11–8 కు

ఆంధ్రపత్రిక

ఉదయమునే యిచ్చెడి వార్తలకు
ఉత్సాహమును తన మనసందు కలిగి
పౌరులకు నవోదయమును నెల్లవేళ
నరవరర్మ నవకమం శెల్లజీ (మహాభారతము)

ఖర సం॥ మాఘ శు॥ చతుర్దశి
శనివారం

హైద్రాబాద్ మంత్రివర్గం

హైదరాబాద్‌కు మరొక మూసం రోజుల్లో సంపూర్ణ ప్రజాప్రభుత్వం ఏర్పడుతుందని సంస్థాన కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ బిందూ ప్రకటించారు. సోమవారం జరిగే అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సమావేశంలో పార్టీ నాయకుని ఎన్నిక పూర్తి కాగానే మంత్రివర్గ నిర్మాణంపై కొన్ని నిర్ణయాలను చేసుకొని సంస్థాన కాంగ్రెసునాయకులు తిరిగి పండిట్ నెహ్రూతో సంప్రతింపులు జరిపి అంతిమ నిర్ణయానికి వస్తారు

నాయకుని ఎన్నికవిషయంలోనూ, మంత్రుల నిర్ణయం విషయంలోనూ హైదరాబాద్ కాంగ్రెసు నాయకులు అనుసరించిన విధానం హర్షింపతగినది ఇతరరాష్ట్రాల్లోని కాంగ్రెసు పక్షాలకు కూడా అనుసరణీయమైనది. మద్రాసు రాష్ట్రం ఈ పద్ధతిని నిరాకరించినప్పుడే ఈ రాష్ట్ర రాజకీయాలు విషమించ వారంభించినవి కాంగ్రెసు అధిష్ఠాన వర్గాన్నే గాక, కాంగ్రెసును కూడా త్రోసిరాజనడానికి ఆ నాడు జరిగిన ప్రయత్నాల ఫలితాలనే ఈ రాష్ట్రం ఇప్పటికీ అనుభవిస్తున్నది

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసులో ఎన్ని వర్గాలున్నవో హైద్రాబాద్ ప్రదేశ కాంగ్రెసులోనూ దాదాపు అన్ని వర్గాలూ వున్నవి ఈ విభేదాలు వ్యక్తిప్రాధాన్యమైనవి కాని విషయప్రాధాన్యమైనవి కావు తెలంగాణాలో కాంగ్రెసు పరాజయాలకు ఈ వైషమ్యాలు, విరోధాలు కారణమైనవని కాంగ్రెసు నాయకులు గ్రహించారు ఇకముందైనా ఎమయినా అనుగాక, వ్యక్తులను ప్రధానంగా పెట్టుకొని వ్యవహరించడం మానకపోతే బహుకొద్ది మెజారిటీతో ఏర్పడుతున్న కాంగ్రెసు ప్రభుత్వం మనుగడకే ప్రమాదం ఏర్పడుతుంది హైద్రాబాద్‌లో కాంగ్రెసు ప్రభుత్వం సుస్థిరంగా ఉండకపోతే అక్కడ ప్రజాస్వామికమే పూర్తిగా నాశనమైపోతుంది తత్ఫలితాన్ని ఇరుగు పొరుగు రాష్ట్రాలు అనుభవింపక తప్పదు

హైద్రాబాద్ కాంగ్రెసు నాయకులు ఈ ప్రమాదాలను గుర్తించారు దూరదృష్టితో వ్యవహరిస్తున్నారు అలా భావించడానికి హైద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెసుపక్ష నాయకత్వానికి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారిని ఏకగ్రీవముగా ఎన్నుకొనుటకు జరిగిన ఒప్పందమే నిదర్శనము కొత్తమంత్రివర్గంలో ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు బిందూగారుకూడ జేరడం హర్షింపతగ్గ విషయం ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షతకు రాజీనామా నివ్వకుండా మంత్రిగా బిందూగారు ఉండుట వలన హైద్రాబాదు కాంగ్రెసు సంఘమూ, ప్రభుత్వమూ ఎవ్విధమైన పొరుపు ఏర్పడకుండా వ్యవహారాలు చేసుకుపోవడం సాధ్యపడుతుంది

హైద్రాబాదులో కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవింపచేసి, సంస్థానమంతటా ప్రజాభిమానాన్ని మూటకొనగల సంస్థగా చేయవలసిన అవసరం చాలావుంది ముఖ్యంగా తెలంగాణాలో కాంగ్రెసు సంస్థను పటిష్ఠము చేయవలసివున్నది, ఈ కార్యక్రమం ఫలప్రదం కావాలంటే కాంగ్రెసు ప్రభుత్వ విధానాలు ఆ ప్రాంతానికి సంబంధించిన ముఖ్య ఆర్థిక, సాంఘిక సమస్యలను పరిష్కరించ గలవిగా వుండాలి

కాంగ్రెసు ప్రభుత్వం తక్షణం భూమిసమస్యా పరిష్కారానికి పూనుకోవాలి ఏరూపంలోనైనా జాగీర్దారీ విధానాన్ని గాని, భూస్వామ్యపద్ధతినిగాని స్థిరపరచడానికి కాంగ్రెసు ప్రభుత్వం ప్రయత్నిస్తే కాంగ్రెసు పతనానికే దారితీసినట్లవుతుంది జాగీర్దారీలను రద్దుచేయడానికి ప్రయత్నించని వర్గం, దానికి దే రద్దయిపోతుంది ఈ జాగీర్దార్లు గాని, భూస్వాములుగాని ఆ ప్రమాదాన్ని నివారించలేరు

అధికారంలో నున్న కాంగ్రెసువారు, కాంగ్రెసువంఘాలను నిర్వహిస్తున్న కాంగ్రెసువారు సమైక్యంగా కృషిచేయకలిగితేనే తప్ప ప్రయోజనం లేదని ఆంధ్రజిల్లాల ఎన్నికల ఫలితాలు హెచ్చరిస్తున్నవి

శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు ముఖ్యమంత్రిగా ఏర్పడే మొట్టమొదటి ప్రజాప్రభుత్వం సంస్థానంలో ప్రజాస్వామిక ప్రభుత్వ విధానాన్ని సుస్థిరం చేయడానికి సర్వశక్తులా కృషి చేస్తుందనీ, ఆ కృషి ఫలిస్తుందని విశ్వసిస్తున్నాం మంత్రి పదవులను అధిష్ఠించు కాంగ్రెసు నాయకులు, తమకంటె అ పదవులకు అర్హులైనవారు లేరుగనుక తాము అనివార్యమైనామనే భావంతో గాక, ఇతరులు, వారంతి సమర్థులు, ప్రతిభావంతులు త్యాగం చేయడంవల్ల తాము మంత్రులమైనామని భావిస్తే కాంగ్రెసువాదుల్లో అనైక్యత ఏర్పడేందుకు అవకాశం వుండదు

శాసన సభలకు ఎన్నికైన ప్రతి ఒక్క కాంగ్రెసు వాదీ తన్ను తాను రక్షించుకొనుటకు గాక తన ఈ స్థితికి కారణమైన కాంగ్రెసు సంస్థను, ప్రజలను రక్షించడానికి ప్రయత్నించవలసివుంటుంది రానున్నఅయిదేళ్లలోనూ హైద్రాబాద్ ప్రభుత్వం అనుసరించే ఆర్థిక, సాంఘికవిధానంమీదనే హైద్రాబాద్ భవిష్యత్తు, సంస్థానానికి ఇరుగుపొరుగువున్న రాష్ట్రాల స్వరూపంఆధారపడివుంటుంది అభ్యుదయ విధానాలను అనుసరించే సామర్థ్యం లేదని ఈ ప్రభుత్వం ఋజువు చేసుకుంటే హైద్రాబాదు సంస్థానమే గాదు దక్షిణావధం యావత్తూ తెలంగాణాగా మారిపోగలదు

హైద్రాబాద్ కాంగ్రెసు నాయకులు తమ పైగల ఈ గురుతర బాధ్యతను గుర్తించి వ్యవహరిస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాం నాయకుని ఎన్నిక, మంత్రివర్గనిర్మాణం సందర్భంలో ప్రదర్శించిన ఐక్యతనే ఇ ముందూ ప్రదర్శించి ఇరుగు పొరుగు వారికి మార్గదర్శకులు కాగలుగుదురుగాక

బ్రిటన్ రాణి ఎలిజబెత్ స్వదేశాగమనం

జార్జిరాజు అంత్యక్రియల కేర్పాట్లు

లండన్, ఫిబ్రవరి 7: బ్రిటన్ కొత్తరాణి ఎలిజబెత్ తన భర్తఅయిన ఎడింబరో ప్రభువుతోకూడా అట్లాంటాఅకే విమానంమీద ఆఫ్రికానుంచి స్వదేశానికి వేళ తిరిగివచ్చింది

లండన్ విమానాశ్రయంలో అట్లాంటా దిగేటప్పటికి సాయంత్రం 4 30 అయింది మరి 15 నిముషాలకు ఎలిజబెత్ విమానంలోనుంచి లైటికివచ్చింది పొంగివస్తున్న దుఃఖాన్ని అతి ప్రయత్నంమీద అణచివేసుకుంటూ ఆమె మెల్లిగా ముందుకు అడుగువేసింది ప్రధానమంత్రి శ్రీ చర్చిల్, పినతండ్రి డ్యూక్ ఆఫ్ గ్లాస్టర్ ప్రభువు ఆమెకు ఎదురువెళ్ళి స్వాగతి మిచ్చారు టర్బిల్ మారిన రాజ్యానికి భక్తిపూర్వకంగా శిరస్సువంచి కరచాలనం చేశారు

మంత్రివర్గము ప్రతికూలపక్ష నాయకులు అందరూ విమానాశ్రయానికి వచ్చారు ఈ శాంతిదూత పురప్రాంతాలన్నీ అయిన వెంటనే కొత్తరాణి ఎలిజబెత్ లండన్‌లోని తన స్వగృహానికి కారులో తిరిగిపోయింది ఆమె ప్రాసాదంమీద ఈ వేళ ప్రసరుపత్రాయాయం గా జాతీయపతాక ఎగురవేయబడింది

ఇంటికి తిరిగివచ్చిన ఒకటి రెండు గంటల్లో నే, ప్రధానమంత్రి శ్రీ చర్చిల్ ప్రభృతులు ఆమె సమ్ముఖమిచ్చి, తన తండ్రిగారి అంత్యక్రియలకు చేయవలసిన ఏర్పాట్లు విషయమై వారితో చర్చించింది రేపటి లోజున క్రీస్తునిద్దలు సమావేశంలో ఎలిజబెత్ రాణి రాజప్రమాణం స్వీకరిస్తుంది రాజుగారి అంత్యక్రియలు ఫిబ్రవరి 15 న తేదీ శుక్రవారంనాడు జరుగుతాయని ఈవేళ అధికారికత్వా ప్రకటించబడింది

రాజుగారి భౌతికదేహాన్ని ఒక చేటికలో భద్రపరచి పోమవారం నాడు లండన్‌కు తీసుకొనివస్తారనీ, ఆ పేటికను రాజలాంఛనలతో అలంకరించి పంచప్రదేశాలు సాగారం కొన్నాళ్ళు ప్రదర్శిస్తారని తెలుస్తున్నది

కొత్తరాణి సమీపబంధువూ, పింతో సభానికి అధిపతియంతిరం వారసుడున్నూ అన ప్రిన్స్ ఆఫ్ వేల్స్‌కు ఏటా 1,10,000 పౌన్లు వార్షికం ఇవ్వబడుతుంది. ఈ పిల్లడి వయస్సు 3 సంవత్సరాలు

జార్జిరాజు మృతి కారణంగా రిచ్చ నలో ఫిబ్రవరి 10 న తేదీన జరిగే అట్లాంటిక్ కాన్సిల్ సమావేశం వాయిదా వేయబడవచ్చునని తెలుస్తున్నది

చనిపోయేనాటికి జార్జిరాజువయస్సు 56 సంవత్సరాలు చనిపోయిన తాతి రాజుస్థానే ఎలిజబెత్ రాణి రాజ్యానికి వచ్చినందని మూడిగదానికి గానాలండనులో ఈవేళ మధ్యాహ్నం 56 శతఘ్నులు పేల్చబడినవి

చర్చిల్ ప్రశంస

బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ నేటికాంతి రేడియోలో ప్రసంగిస్తూ చనిపోయిన జార్జిరాజు గుణగణాలను ప్రస్తుతించాడు

"జార్జిరాజుకు మరణాన్ని గురించి భయంఎన్నడూ లేదు మృతియొక్క ఛాయలోకూడా అయన విరసపొందక చిన్నకాటి పేస్తేలాగా మరణంలో ఆయన చెలిమి చేశాడు దానికి తిరుగుగానే మృతిలోకూడా రాజధర్మంతో కాక ప్రసన్నస్వరూపంతోనే అయనకు అవధానదశలో ప్రత్యక్షమైంది

కొత్తరాణి ఎలిజబెత్‌ను తెలుచుకున్నప్పుడు, ఎలిజబెత్ యుగం జాతి వైభవాన్ని ప్రపంచపు తెరలో మూర్తీభవింపజేసుకొన్న ఆమె పూర్వీకురాలు మొదటి ఎలిజబెత్ జ్ఞప్తికి రాకమానదు" అని చర్చిల్ కొత్తరాణిని గూడా ప్రశంసించాడు

జార్జిరాజు మరణం. రష్యా సానుభూతి

మాస్కో ఫిబ్రవరి 7: మాస్కోలోని బ్రిటిష్ రాయబారి వద్దకు సోవియట్ రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రేవిషిన్స్కీ నేడుస్వయంగావచ్చి పోనియటు రష్యా ప్రెసిడెంటయిన స్వెర్నిక్ గారి తరఫునను, తన యొక్కయు పంతొప్పుమను సానుభూతిని బ్రిటిష్ ప్రభువైన జార్జిరాజు మరణమునకై తెలియజేశారు

నేపాలు ప్రభుత్వ సానుభూతి

ఖాట్మాండు ఫిబ్రవరి 7 జార్జిరాజు మరణమునకై విచారమును, రాజకుటుంబమునకు కలిగిన వియోగానికి వారి యెడల సానుభూతిని తెలియజేస్తు నేపాలు ప్రధాని యుద్ధ షంషేరు రాణాగారు పరామర్శ పంపించారు నేపాలులో వ్యాపార సంస్థలు, సినిమా మందిరములు మూసివేయబడెను

కొత్త సౌరాష్ట్ర ఎసెంబ్లీ కాంగ్రెస్ పక్షపు సమావేశం

రాజకోట, ఫిబ్రవరి 8: కొత్త సౌరాష్ట్ర శాసనసభకు ఎన్నికయిన కాంగ్రెసు పక్షపు సమావేశాన్ని ఫిబ్రవరి నెల చివరకు సమావేశపర్చవలానికి సుజనర్ ల్ సౌరాష్ట్ర కాంగ్రెస్ సంఘం నిన్న నిశ్చయించింది ఈ సంఘం నిన్న 9 గంటలపాటు ఎన్నికలతరవాత ఏర్పడ్డ పరిస్థితులను చర్చించింది

ఈరోడ్ పార్లమెంటు ఫలితం

రెండు స్థానాలకూ కాంగ్రెసు అభ్యర్థుల విజయం

మద్రాసు, ఫిబ్రవరి 8 కోయంబత్తూరుజిల్లా ఈరోడు నియోజకవర్గం నుండి పార్లమెంటు జనరల్ రిజర్వుడు స్థానాలు రెండింటికీ కాంగ్రెసు అభ్యర్థులు పేరిసుబ్రహ్మణ్యగౌండర్, యస్ పి కాలకృష్ణన్ గారలు ఎన్నికైనారు

నియోజకవర్గం పోటర్లు 743040
పోలైన వోట్లు 782185
జనరల్
కె పెరియస్వామి గౌండర్ (కాం) 154527
కె కాళిదాసు (స్వ) 137955
యస్ పళనిపతి (సో) 124622
రంగాచారి (స్వ) 67230
రిజర్వుడు:
యస్ పి కాలకృష్ణన్ (కాం) 169707
ఆర్ టి శేకవులువల్లి (సో) 60721
ఆర్ సుందరకోక్ (స్వ) 47868
సుందరకోక్‌కు డిపాజిట్ పోయింది

పార్లమెంటు ప్రజాసభ

అలహాబాదు నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు

అలహాబాదు, ఫిబ్రవరి 8 అలహాబాదు జిల్లా ఫుల్పూర్— జౌన్పూర్ జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గంలో అలహాబాదు ప్రాంతంలో పోలయిన ఓట్లలెక్కింపు నేటితెల్లవారుజామున ప్రారంభమైనది భారతప్రధాని పండిత నెహ్రూ యీ నియోజకవర్గం నుంచి పార్లమెంటుకు పోటీచేస్తున్నారు

పండిత నెహ్రూతో పోటీచేస్తున్న పలువురిలో ఒకరైన శ్రీ కె ఘట్టర్ (స్వ) కి వచ్చిన ఓట్లు మొదటలెక్కించడం ప్రారంభించారు పండిట్ నెహ్రూకు వచ్చినఓట్లు లెక్కించడం సాయంకాలంకాని ప్రారంభం కాదు

ఈ త్రివర్గీయ నియోజకవర్గంలో ఒక్కొక్కఅభ్యర్థికి 700 బాలెట్ పెట్టెలుఉన్నవి మొత్తం ఓటర్ల సంఖ్య దాదాపు 6 74,000

మద్రాస్‌లో క్రికెట్ టెస్టు

మద్రాసు, ఫిబ్రవరి 8 ఇంగ్లండు జట్టుకు ఇండియా జట్టుకు ఇక్కడ జరుగుతున్న చివరి క్రికెటు టెస్టుమంచు ఇంగ్లండు నేడు బాటింగుచేయటం కొనసాగించి'లంచి'కి ముందే అందరూ అవుటయి మొత్తం266 పరుగులు చేశారు మనికడ్ 55 పరుగులకు 8 వికెటు తీసుకొన్నాడు అతిత్వరగ ఇండియా బాటింగుచేయట మారంభించి లంచి విరామసమయానికి ఒక్క వికెటు పడ్డ పోకుండా 31 పరుగులు చేశారు పంకజ్ రాయ్ 22, ముష్తక్ అలీ 9 పరుగులతో బాటింగ్ చేస్తున్నారు

టీవేళకు ఇండియాజట్టు 3 వికెట నష్టానికి 115 పరుగులుచేశారు రాయ్ 71 పరుగులతోను, ముష్తక్ 3 పరుగులతోను బ్యాటింగు చేస్తున్నారు ముసాక్ అలీ 22 పరుగులకు, హజారే 20 పరుగులకు అవుటు అయ్యారు

బ్రిటన్ - ఈజిప్టు తగాదా పరిష్కారానికి తిరిగి సంప్రతింపులు

కైరోలోని బ్రిటిష్ రాయబారితో ప్రస్తావన

జరిగినట్లు ప్రధాని మెహర్ చాషా ప్రకటన

కైరో, ఫిబ్రవరి 7 అంగ్లో ఈజిప్టియన్ తగాదాను పరిష్కరించుకొనే నిమిత్తం తిరిగి సంభాషణలు ప్రారంభం కావచ్చునని, ఈజిప్టులో వున్న బ్రిటిషు రాయబారి కార్యాలయాన్ని ఈ విషయమై కదిపి చూడటం జరిగిందని, ప్రధాని అలీ మెహర్ పాషా నేడు పార్లమెంటులో ఈ సంభాషణలలో ఈజిప్టు జాతీయవాంఛితాలు ఏమిటో అవి యెక్కువగా ఉన్నింపబడగలవని తెలుస్తున్నది

బ్రిటన్‌లో ఈజిప్టు రాయబారిని తిరిగి వచ్చి చేయవలసిందని ఆదివారపు ఉత్తర్వులు జారీ అయినా యి ఈ ఉత్తర్వులు ఉపసంహరించుకోబడతాయా, లేక అయిన వచ్చేస్తాడా అని అడగ్గా, ప్రధాని మెహర్ పాషా, అదంతా అయా పరిస్థితులమీద ఆధారపడి వుంటుందని అన్నారు

సూయజ్ కాలువ ప్రాంతంలో అరెస్టులు

ఈజిప్టు జారీలు సూయజ్ కాలువ ప్రాంతంలో జరిగిన విధ్వంసాలలోను బాదాపు 500 మంది కార్మికవాదులను అరెస్టుచేసినట్లు ఈజిప్టు అధికార వర్గాలవారు పేర్కొంటున్నారు నిన్న ఒక్కరోజే 150 కి పైగా అరెస్టులు జరిగాయి అంగ్లో - ఈజిప్షియన్ తగాదా పరిష్కారానికి తిరిగి సంప్రతింపులు ఏర్పడినందుకు గాను, ఈజిప్టు ఆందోళనకోర్, కాళవాడు ఈపని చేస్తున్నట్లు తెలుస్తున్నది

బ్రిటిష్ అధిష్ఠేవణ

జనవరి 26వ తేదీ నాడు కైరోలో జరిగిన సంఘటనలలో తమ పౌరులు చనిపోయారని, తమ దేశీయుల ఆస్తులకు నష్టం వాటిల్లిందని అధికారులు అన్నారు, బ్రిటిష్ ఈజిప్టుకు ఒక ఉత్తరాన్ని అందజేసింది

బ్రిటిష్ తూర్పుఆఫ్రికా విమానాలు కెయిరోమీదుగా నిరాక్షేపణీయంగా ప్రయాణం చేయవచ్చునని, వారికి ఎట్టి అపాయం కల్గకుండా చూడగలమని ఈజిప్టు హామీ ఇచ్చివున్నట్లు బ్రిటిష్ ఓవర్ సీస్ ఎయిర్ వేస్ వారు ప్రకటించారు

ఈజిప్టురాజు కొత్తడిక్రీ

ఈజిప్టు ప్రభుత్వాన్ని పునర్నిర్మించవలసిందని భూతపూర్వ రాజు తివ్రప్రధాని మెహర్ పాషాను ఆదేశిస్తూ, ఒకడిక్రీ జారీచేశారు

ఆరబ్ లీగ్ కార్యదర్శికి అమెరికా ఆహ్వానం

కైరో, ఫిబ్రవరి 7 అరబ్ లీగ్ ప్రధాన కార్యదర్శి అజంపాషాను అమెరికా విదేశాంగ శాఖవారు వాషింగ్టన్‌కు రావలసిందిగా ఆహ్వానించినట్లు అల్ మిస్రీ అనే పత్రిక ఒక వార్తను ప్రకటించింది ఈ వార్తను అమెరికన్ విదేశాంగ శాఖవారుగూడా ధృవపరిచినట్లు ఈ పత్రిక వ్రాస్తున్నది

ఆఫ్రికా విషయంలో అమెరికా ఈజిప్టు సంబంధాలను గూర్చి చర్చించడానికి అజంపాషాను అమెరికా ఆహ్వానించి వున్నట్లు ఈ వార్తలవల్ల తెలుస్తున్నది.

తిరువాన్కూర్ కొచిన్ మంత్రివర్గం

ఒకవారంలో రాజీనామా ఇచ్చే సూచన

త్రివేండ్రం ఫిబ్రవరి 7: ఒక వారంలోజులో తిరువాన్కూర్ కొచిన్ మంత్రివర్గం రాజీనామా ఇస్తుంది అని ఇప్పటి రాజకీయవర్గాలు అంటున్నారు

ఇక ఈ రాష్ట్రంలో ఒక ప్రభుత్వం ఏర్పడి బడ్జెటును తయారుచేసి, శాసనసభకు సమావేశ పరిచేందుకు ఎవరికైనా సరే నెహ్రూ, నెహ్రూ పదిహేను రోజులు పట్టకతప్పదని వీరి భావంగా కన్పిస్తున్నది

ఢిల్లీకి వెళ్ళి, కేరళ ముఖ్యమంత్రి శ్రీ కేశవన్ త్రివేండ్రం చేరుకున్నారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తాను వెంటనే రాజీనామా చేయాలో అక్కర లేదనీ, తాను ఏమి చేయవలసింది వివరిస్తూ కాంగ్రెస్ హైకమాండు వారు రాష్ట్రకాంగ్రెసుకు ఆదేశం పంపిస్తారని, అది చూచుకొని తాను ఏమి చేయమంటే అది చేస్తానని ఆయన చెప్పారు

ఇది ఇట్లావుండగ యునైటెడ్ ఫ్రంటుకు చెన్నీహీరులైన వారు ఫ్రంటువారు రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా వున్నట్లు చెబుతున్నారు ఈ ఫ్రంటులో చేరిన వివిధ వర్గాలలోను అభిప్రాయభేదాలు వున్నట్లు తెలుస్తున్నది ఇటి అభిప్రాయభేదాలను పర్యవసానాటు చేయుటకు తేందుకు వీరంతా ఫిబ్రవరి 10వ తేదీనాడు కేరళాన్‌లో సమావేశమవుతున్నారు

వింధ్యప్రదేశ్‌లో కాంగ్రెసుకు మెజారిటీ

ఉత్తరప్రదేశ్‌లో అఖండ విజయాలు అస్సాం కాంగ్రెస్ అధ్యక్షుని గెలుపు

రేవా, ఫిబ్రవరి 7: నేడు విడుదల అయిన ఫలితాలనుపరించి వింధ్యప్రదేశ్ శాసనసభకు 9 మంది సభ్యులు ఎన్నికకావటంతో కాంగ్రెసు పార్టీకి ఆక్కడ ఖచ్చితమైన మెజారిటీ ఏర్పడ్డది 60 మంది సభ్యులు గల సభలో కాంగ్రెసుకు 32 స్థానాలు లభించినవి

దీనితో శేషంలో ఉన్న 22 రాష్ట్ర సభల్లో 16 సభల్లో కాంగ్రెసుకు ఖచ్చితమైన మెజారిటీవచ్చింది శేషంలో కల్లా పెద్దరాష్ట్రమయిన ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ అఖండవిజయాలను సాధిస్తూ ఖచ్చితమయిన మెజారిటీ సాధించింది ఇప్పటికి తెలిసిన 128 స్థానాల్లో కూడా 116 కాంగ్రెసుకు లభించినవి పోయిన లిస్టులకు 5, కిసాన్ పి 1, రాంరాజ్యపరిషత్ 1, స్వతంత్రులకు 5 స్థానాలుకూడా వచ్చినవి శాసనసభలో మొత్తం స్థానాలు 480

అస్సాం శాసనసభకు పోటీ చేసిన రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు సిద్ధి నాథ్ శర్మ నేడు జయంపొందాడు

కొరియా యుద్ధ విరమణ సంభాషణలు

సమితి ప్రతినిధుల ప్రతిపాదన ఉపసంహరణ

టోకియో, ఫిబ్రవరి 7 అదనంగా తమ విర్భంధంలో వుండే కమ్యూనిస్టు యుద్ధఖైదీలకు మారుగా కమ్యూనిస్టుల నిర్బంధంలో ఉన్న దక్షిణ కొరియను ప్రజలను విడుదలచేయాలంటూ లోగడ చేసిన ప్రతిపాదనను సమితి ప్రతినిధులు ఈరోజున ఉపసంహరించుకున్నారు

యుద్ధఖైదీల మార్పు సమస్య పరిశీలిస్తున్న ఉపసంఘ సమావేశంలో సమితి అధికారులు ఆ ప్రతిపాదన ఉపసంహరించుకున్నారు అయితే ఇతర అంశాలపై మాత్రం వారు తమ వైఖరిని మార్చుకోలేదు

ఇంకా తొమ్మిది అంశాలపై ఉభయ పక్షాలవారికి విభేదాలు ఉన్నవి

కొందరు పత్రికా విలేకరులు పాన్ మున్‌జాంలో కమ్యూనిస్టులతో కలసి పట్రలు పన్నుతున్నారని ఇక్కడి సమితి కేంద్ర కార్యాలయం ఈరోజున ఆరోపించింది

ఢిల్లీ రాష్ట్రపతి భవన్ తోటలో ప్రజలకు ప్రవేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: నేడు న్యూఢిల్లీలో రాష్ట్రపతి భవనానికి చెందిన తోటలోకి ప్రజలకు ప్రవేశం ఇవ్వబడినది, బ్రహ్మాండమయిన గులాబీ పొదలు, రంగురంగుల జలయంత్రాలు ఆయుధ ధారులయిన భటులు రక్షణలతో అశోక తంబలతో పొదలను ఆకర్షిస్తున్నవి

నగరంలో నీటికి యేర్పాట్లు

కొరతలేనదిలో పంపింగుసెట్ల స్థాపన

మద్రాసు, ఫిబ్రవరి 8 కొరతలేనదిలో గర్భంలో తాత్కాలికపాలం ఆనకట్ట వద్ద నీటి కార్పొరేషన్ అధికారులు రెండు 5 అంగుళాల పంపింగు సెట్లు నెలకొల్పారు అప్పర్ పల్లయి కాలనుండా నీరు సరఫరా చేయుటకు నీరు పంపడానికి వీటిని ఉపయోగిస్తుండడం జరుగుతుంది ఈ రెండు సెట్లు ఇప్పటికి రెండు రోజులుగా పనిచేస్తున్నవి ఒక్కొక్క సెట్టు నిముషానికి 450 గాలన నీరు పంపుచేయగలదు

కల్పాక్ వాటర్ వర్క్సు

మద్రాసు, ఫిబ్రవరి 8: కల్పాక్ వాటర్ వర్క్సులోని మూడవ స్కీము యూనిట్ మరమ్మతులకు అయ్యే ఖర్చులకుగాను మద్రాసు ప్రభుత్వం సిటీ కార్పొరేషన్‌కు 50,000 రూపాయల ఋణం మంజూరు చేసినది

రెడ్‌హిల్సు నీటిమట్టం

మద్రాసు, ఫిబ్రవరి 8 రెడ్‌హిల్సు చెరువులో నీటిమట్టం ఈరోజు 30 96 అడుగులు ఉన్నది క్రిందటి ఏడాది ఇదేరోజున 38 05 అడుగుల వీరు ఉన్నవి

కార్పొరేషన్ కార్యాలయాలకు సెలవు

మద్రాసు, ఫిబ్రవరి 8: ప్రస్తుతం మద్రాసులో జరుగుతున్న అయిదవ క్రికెట్ టెస్టుపోటీ సందర్భంగా రేపు (ఫిబ్రవరి 9 వ తేదీ) సిటీకార్పొరేషన్ కార్యాలయాలకు సెలవు ఇవ్వబడినది మూడవ శనివారానికి మారుగా ఈ సెలవు ఇవ్వబడినది

అక్రమంగా బియ్యం రవాణా

మద్రాసు ఫిబ్రవరి 8: నిన్న పెరంబూరుకు, పేపిన్‌బిడ్డి స్టేషనుకు మధ్య రైలుమార్గంపై ఎక్కడో దిగివిడిచిపోయిన 175 పడుల బియ్యాలు, 75 పడులగోనెలు రైల్వేపోలీసులు స్వాధీనం చేసుకున్నారు

మద్రాసు కౌన్సిలు

మద్రాసు, ఫిబ్రవరి 8 మద్రాసు కౌన్సిలుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసువారు అభ్యర్థులను నిలుపదలచక పోవుటచే తాను పట్టభద్రుల నియోజకవర్గమునుండి పోటీచేయా ప్రయత్నమును విరమించుకున్నామని మాగంటి బాపినీడుగారు తెలుపుచున్నారు

ఆహార మంత్రుల సమావేశం ఢిల్లీలో 19, 20 తేదీల్లో

మదరాసు, ఫిబ్రవరి 8 ఆహార మంత్రుల సమావేశం ఈ నెల 19, 20 తేదీల్లో ఢిల్లీలో జరుగుతుందని తెలుస్తోంది

ప్రజారోగ్య సంఘం

మద్రాసు, ఫిబ్రవరి 8 మద్రాసు ప్రభుత్వ ప్రజారోగ్యశాఖా మంత్రి కళా వెంకట్రావుగారి అధ్యక్షతన ఇవాళ సెక్రటేరియట్‌లో కలరా సంఘంసమావేశమై, ఉద్యోగుల సెలవు నిబంధనలు, సేవ నిరోధ కార్యక్రమాన్నిగూర్చి కొన్ని తీర్మానాలుచేశారు

గౌ॥ పెరుమాళస్వామి రెడ్డిగారు

మద్రాసు, ఫిబ్రవరి 8 మద్రాసు ప్రభుత్వ పరిశ్రమల మంత్రి పెరుమాళ్ స్వామి రెడ్డిగారు ఇవాళ మధ్యాహ్నం సైదాపేట కళాశాల ఫీలుతో మద్రాసు, నెంగల్పట్టు ఉ ఆక్రాటు జిల్లాల స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు స్థానానికి తాను పేమను కాబోలు చేశారు.

పెప్సూలో ప్రతికూల పక్షాలదే పైచేయి

పాటియాలా, ఫిబ్రవరి 7: ఇంకా 4 ఫలితాలు రావలసివున్న పెప్సూ (పాటియాలా తూర్పుపంజాబ్ సంస్థానాల యూనియన్) శాసనసభలో కాంగ్రెసుకు మెజారిటీవచ్చే అవకాశం పోయింది ఇప్పటికి ఫలితాలు తెలిసిన 58 స్థానాల్లో పార్టీల బలం ఈవిధంగా ఉన్నది—కాంగ్రెస్ 28, అకాలీ 18, స్వతంత్రులు 8, జనసంఘ 2, కమ్యూనిస్టులు 8, కె ఎం పి 1, షెడ్యూల్డ్ కాస్టుల ఫెడరేషన్ 1

పంజాబ్ కాంగ్రెస్ కార్యదర్శి ఎన్నిక

పంజాబ్ కాంగ్రెస్ కార్యదర్శి రాంకిషన్ నేడు జలంధర్ సిటీనుంచి పంజాబ్ శాసనసభకు ఎన్నిక అయినారు

ఓడిపోయిన బీహార్ మంత్రి రాజీనామా

పాట్నా ఫిబ్రవరి 7: శాసనసభ ఎన్నికల్లో పోటీచేసి ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిచేత ఓడింపబడ్డ బీహార్ పానిక పంట్లమంత్రి పండితవినోదానంద్ ఝా ముఖ్యమంత్రికి తన రాజీనామా నిచ్చినట్లు తెలుస్తున్నది అయితే ముఖ్యమంత్రి శ్రీనిని ఆమోదించి విషయమై ఇంకా నిర్ణయం జరగలేదు కొత్త మంత్రివర్గం ఏర్పడేవరకూ అయన అధికారంలోనే ఉండివచ్చునని తెలుస్తున్నది

బీహార్ మంత్రివర్గంలో ఇద్దరు మాత్రమే ఓడిపోయినారు ఒకరు పార్లమెంటుకు ఎన్నికైనారు

పండితులూ తిరిగి ఎన్నిక అయినవి కొత్తగా ఎన్నికయిన పాకర్ హుసాన్ పాండ్ అనే కాంగ్రెస్ అభ్యర్థి శాసనసభ్యత్వాన్ని పదులుకు పేందుకు సిద్ధపడుతున్నారు

కాంగ్రెసుకు ఖచ్చితమయిన మెజారిటీ వచ్చిన ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్ చివరలో ఏర్పడవచ్చునని తెలుస్తున్నది.

హైదరాబాదు విద్యార్థుల సమ్మె

హైదరాబాదు, ఫిబ్రవరి 7: ఎంతో చెప్పకొని ముగిసిపోతూన్నా, పరీక్షలు సమీపిస్తుండడానికి విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు విశదీకరించినందువల్ల 1 వ తేదీన ప్రారంభమై 5 వ తేదీ నాడు కాస్త్కాలికంగా ఆపివేయబడిన విద్య కళాశాలల విద్యార్థుల సమ్మె తిరిగి రేపటినుంచి కొనసాగింపబడుతుందని అఖిల హైదరాబాదు విద్యార్థి యూనియన్ కార్యదర్శి యిర్రాత్రి పి టి ఐ విలేఖరికి చెప్పాడు కార్యాచరణ సంఘంవారు ఈ నిర్ణయం చేశారని ఆయన అన్నాడు

అమరాబాదలో సారస్వత పరిషత్తు శాఖాస్థాపన

హైదరాబాద

ఆంధ్రరాష్ట్ర సాధనకు అఖిలపక్ష సమావేశం

ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యం

విజయవాడ, ఫిబ్రవరి 7: భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రరాష్ట్ర కమిటీ పక్షాన విన్నవిస్తూ ఆంధ్రరాష్ట్ర స్థాపన మార్గాలను గూర్చి సుదీర్ఘంగా చర్చించాలని కాంగ్రెసుకు స్వామీజీకాలాం వ్యక్తిగతంగా ప్రారంభించిన సత్యాగ్రహంలో దయచేయాలని కూలిస్తూ యి ఉత్తరం వ్రాశారు. ఆంధ్రరాష్ట్ర అఖిలపక్ష సర్వపక్షం జరగాలంటే ఆంధ్రదేశంలోని అన్ని రాజకీయపక్షాలు కలసి ఏకాభిప్రాయంతో కార్యాచరణ కిగిరిస్తేనే అట్టిది సాధ్యమౌతుందనీ, కమ్యూనిస్టుపార్టీవారు భావిస్తున్నారు. స్వామీజీ తాము యీ 12 నుంచి ప్రారంభించదలచిన సత్యాగ్రహాన్ని విరమించి, ఆంధ్రదేశంలోని అన్ని రాజకీయపక్షాలు, రాష్ట్రాభిమానులు తమ తమ కూడికలుపుకు కాకపోయినా ప్రయత్నించదలసినదిగా కోరుతూ ఒక తీర్మానం చేశారు. కాస్త్రీవరణతో పంపబడిన యితరపక్షాలు, వ్యక్తులతో సంప్రదించి, అందరూ ఆమోదించిన పద్ధతి పైగానే, స్వామీజీ తాను సత్యాగ్రహాన్ని విరమించి, లేదనీయాలని చూడటంలో తొందరపడ్డారని కూడా యీ తీర్మానంలో పేర్కొన్నారు. ఆంధ్రరాష్ట్రోపాధ్యాయ మార్గాలను గూర్చి చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం జరపవలసిందిగా కోరుతూ టి నాగిరెడ్డి, వై వి కృష్ణారావు, టి, సత్యనారాయణగార్లతో ఏర్పడ్డ ఒక ఉపసంఘాన్ని కోరారు.

ఆంధ్రదేశంలోని ప్రజలందరినీ ఎడతెగకుండా కమ్యూనిస్టులను పరిష్కరించే బలీయమైన జాతీయసంస్థగా ఆంధ్ర మహాసభను పునర్నిర్మించాలని కమ్యూనిస్టుపార్టీ కమిటీ తీర్మానించింది.

ఆంధ్రదేశంనుంచి పార్లమెంటుకు ప్రత్యేకంగా ఎన్నికైనవారంతా కలసి తీర్మానాలు చేసి కేంద్రప్రభుత్వానికి విన్నవించి ప్రభుత్వం చేత సరియైన నిర్ణయం సంపాదించి, ఆంధ్రదేశంలో ఆయా భాగాలను విలీనం చేసేందుకు వీలుగా ఆ రాష్ట్ర శాసన సభ్యులు తీర్మానం చేయాలనికూడా తమ కమిటీవారు సూచించారు. హైదరాబాదు ముఖ్యపట్టణంగా విశాలాంధ్ర నిర్మాణానికై తెలంగాణాలో తీవ్రమైన ప్రజాఉద్యమాన్ని – లేవదీయటానికి తాము సుముఖులుగా వున్నామని తెలిపారు. ఆంధ్రనాయకులు తిమిళ, కర్ణాటక, మహారాష్ట్ర నాయకులను కలసుకొని దేశంలో భాషారాష్ట్రాల స్థాపనకై సమైక్య కృషి జరిపించదలచిన అవసరాలను గూర్చి కూడా వారికి విన్నవించవలసిందిగా ఈ పార్టీ కోరింది.

ప్రస్తుత సమావేశం మూడు రోజులుగా జరిగి విన్నటితో సమాప్తమైంది. సమావేశ ప్రారంభ దశలో ఆంధ్ర జిల్లాలలోని కమ్యూనిస్టుపార్టీ కమిటీలు ఎన్నికలను గూర్చిన నివేదికలు సమర్పించాయి. మొత్తం 81 నుంచి సభ్యులలోనూ 20 నుంచి హాజరై వారు తమ నుండి అజ్ఞాతవాసంలో వున్నారు.

తమ పార్టీ వ్యవహారాలకు సంబంధించిన యితర అంశాలతోపాటు, కాంగ్రెసు వ్యతిరేక పక్షాలతో మిత్రత్వ ప్రభుత్వ స్థాపన విషయమూ, కాంగ్రెసేతర పక్షాలకు చెందిన ఎం ఎల్ ఎలు మద్రాసులో సమావేశమైనప్పుడు చర్చించవలసిన సామాన్య ప్రణాళికను గురించిన్నీ చర్చించారు. రెజిస్టేటివ్ కౌన్సిల్, కౌన్సిల్ ఆఫ్ స్టేట్సు పార్టీ అధ్యక్షులను తొలగించే విషయం కూడా చర్చించారు. (స్వ వి)

సత్యాగ్రహం విరమించ మని సూచన

విజయవాడ, ఫిబ్రవరి 6 'భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రరాష్ట్ర కమిటీ పక్షాన మాదుగోలుగా యిక్కడ సమావేశమైనారు ఆంధ్రరాష్ట్ర సాధనకై సత్యాగ్రహాన్ని విరమించమని స్వామీ సీతారాంగారిని కోరుతూ ఒక తీర్మానం చేశారు. ఆంధ్రదేశంలోని అన్ని రాజకీయ పక్షాలవారిని, ప్రముఖ వ్యక్తులను సమావేశపరచి ఆంధ్ర రాష్ట్ర సాధనకు అంతరకు ఆ కార్యాన్యాయమైన పథకాన్ని రూపొందించేయటానికి ప్రయత్నించాలని కూడా వీరు తీర్మానించారు. ఆంధ్రలోని యితర పార్టీల ప్రముఖ వ్యక్తులతో సంప్రదించకుండా యీ 12 నుంచి సత్యాగ్రహాన్ని ప్రారంభించాలని ప్రయత్నించటంలో స్వామీజీ తొందరపడ్డారని కూడా వీరు తమ తీర్మానంలో పేర్కొన్నారు.

పబ్లిక్ నోటీసు

శ్రీ టి కృ కుంచితపాదం – అయ్యర్ గారు ట్రాకెలింగ్ రిప్రజెంటేటివుగా మాదుర్యసుమంలో యిక నుండి లేరు కూడ తరచుగ అతనితో లావాదేవీలు జరుపుకోవద్దు. వారి స్వంత బాధ్యతమీద జరిపినవారవుతారు.

రిడోడ్ ట్రేడింగ్ కంపెనీ,
21, తొలసింగం వీధి,
పూనాలేటు – మద్రాసు-1.

మంత్రివర్గనిర్మాణంపై కమ్యూనిస్ట్ ప్రజాపార్టీ ప్రతినిధుల చర్చలు

కృపలానీతో సంప్రతింపులకు ఢిల్లీకి ప్రకాశంగారి ప్రయాణం

మద్రాసు, ఫిబ్రవరి 8: ప్రజాపార్టీ నాయకులైన టంగుటూరి ప్రకాశంపంతులగారు ప్రజాపార్టీ కేంద్రసంఘ సమావేశానికి హాజరై, మద్రాసు మంత్రివర్గ నిర్మాణ వ్యవహారాలను గూర్చి చర్చించటానికి ఇవాళ ఉదయం విమానంలో ఢిల్లీవెళ్లారు.

మద్రాసులో కాంగ్రెసేతర మంత్రివర్గ నిర్మాణానికి గాను శాసనసభలో సమష్టిప్రణాళికను పాటించటానికి ప్రకాశంగారు కమ్యూనిస్టులతోను, ఇతర కాంగ్రెసేతరపార్టీలతోను జరిపిన చర్చలలో చర్చలు చేస్తున్నారు. ప్రజాపార్టీపక్షాన ప్రకాశం, పాలమూర్తి, శేషయ్య, ఎం పి గోవిందనాయుడు, ఎం పి బాలాదండారి గారలూ, కమ్యూనిస్టు పార్టీ పక్షాన పి రామమూర్తి, ఎ కె గోపాలన్, పి రామచంద్రన్ నాయర్ గారలు విన్న మధ్యాహ్నం ప్రకాశంగారి బసలో జరిగిన రెండు గంటల చర్చలలోను పాల్గొన్నారు. 12, 13 తేదీలలో జరిగే కాంగ్రెసేతర శాసనసభ్యుల సమావేశంలో చర్చించవలసిన కార్యక్రమాన్ని గూర్చి కనీసప్రణాళికను గూర్చి చర్చలు చేశారు.

సమావేశానంతరం పి రామమూర్తి గారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, 12 వ తేదీన జరిగే సభను గూర్చి కనీస ప్రణాళికను గూర్చి చర్చించామనీ, ప్రకాశంగారు తిరిగి వచ్చినతరువాత మళ్ళీ సంప్రతింపులు జరుగవలసనీ అన్నారు. కనీసప్రణాళిక స్వయాపక్షమైన కాబోతాలా అనగా ఏమిటెప్పిన పరిస్థితులు మరింత స్పష్టంగానవస్తాయన్నారు. 12, 13 తేదీల్లో జరిగే సమావేశంలో తుదినిర్ణయం చెయ్యవచ్చునన్నారు. భూమిసమస్య, అల్పసంఖ్యాకులు మున్నగు ప్రధాన సమస్యలగూర్చి సమష్టిఒప్పందం సాధ్యమన్నారు. ఏదో ఒప్పందానికి రావడం మా మతం. మేము ప్రజలను భయపెట్టదలచుకోలేదు. అందరికీ సమ్మతమైన ఒప్పందం ఎల్లా సాధించవలెనో అనే మేము బాధపడుతున్నాము. ఒకవారి ఒప్పుకున్న కార్యక్రమం స్పష్టంగా ఉండాలి. తర్వాతి మళ్ళీ తేదీ రాయగానూడదు. ప్రజాపార్టీ వారుగూడా కొన్ని సూచనలు చేశారు. అవన్నీ జాగ్రత్తగా పరిశీలిస్తాము" అని పి రామమూర్తిగారు అన్నారు.

ప్రజాపార్టీ పెట్టిన షరతులు

ప్రజా పార్టీవారు కమ్యూనిస్టులతో సహకారానికి ప్రధానంగా మూడుషరతులు పెట్టినట్లు తెలుస్తోంది. (1) ప్రకాశంగారికి ప్రధాన నాయకునిగా ఎన్నుకోవాలి (2) సంకీర్ణ మంత్రివర్గం ఏర్పడ్డప్పుడు భారతి రాజ్యంగానికి బద్ధులై వర్తించాలి (3) రాజ్యాంగానికి భంగం గా ప్రభుత్వంవారు విరుద్ధం చేసినపుడు జమీందారులకు తగిన పరిహారం ఇవ్వాలి.

ప్రజాపార్టీ నాయకులు జరిపిన ఇష్టాగోష్ఠి సమావేశంలో కమ్యూనిస్టులతో తెలిసి ఎంతవరకు మేలో ఆలోచించవలసిందిగా కొందరు కోరినట్లు తెలుస్తోంది. గాంధీగారి సిద్ధాంతాలు కాంగ్రెసువారు వదిలివేసినవారిని, వాటికి పరిణామ వారసులుగా తాము అమలు చేయగలమని చెప్పి ప్రజాపార్టీని పెట్టినామని, ఎన్నికల్లో కాంగ్రెసుతోను, కమ్యూనిస్టులతోను పోటీ చేసినామనీ, ఇప్పుడు కమ్యూనిస్టులతో కలసి వ్యవహరించేటందులు ప్రజాపార్టీని రద్దుచేసి ఏకంగా కమ్యూనిస్టులతో కలసిపోరాదా అని ప్రజాపార్టీ తీవ్రవాదుల వాదమైతున్నదట. శాసనసభలో కమ్యూనిస్టులతో కలసినంతమాత్రాన ప్రజాపార్టీ సిద్ధాంతాలకు ఏమీ భంగంకాబోదనీ, వారితో కలసి వ్యవహరించడంవల్ల పార్టీని కట్టుదిట్టం చేసుకోవచ్చునని, ఎప్పుడు వారితో వ్యవహారం సమరసంగా సాగకపోతే అప్పుడే సంబంధం తెంచుకోవచ్చునని, మరొక తర్కంవారు తెలుపుతున్నారు.

ప్రకాశంగారి అభిప్రాయం

ఈ విషయాలనుగూర్చి ప్రకాశంగారిని పత్రికా ప్రతినిధులు నిన్న ఆడగా "అభిప్రాయాలు ఉన్నాయని అడిగినందున్నా బద్ధం' అన్నారు. కమ్యూనిస్టుపార్టీతో జరుగుచున్న చర్చలను గూర్చి ఎంతో మాత్రం చెప్పడానికి సంకోచించారు. కృపలానీగారి వద్దకు ఏకైకా ప్రతిపాదనలు తీసుకువెళుతున్నారా అనగా 'మాకు తెలియదు' అన్నారు. 'కలకత్తా ఏమన్నా తెలియచేస్తారు' 'చూద్దాం' అన్నారు. కేంద్ర సంఘం కూడా యితర వ్యవహారాల్లో స్వేచ్ఛ ఇవ్వగలదా అనగా "నేను చెప్పలేను. వారు ఏమి చెప్పినా మీకు నన్ను ఏమీ చెప్పకుండవచ్చు" అని సంతోషంగానే అన్నారు.

కృపలానీతో చర్చించగల అంశములు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ప్రజాపార్టీ నాయకులైన ప్రకాశం పంతులుగారు రేపు ఢిల్లీ వస్తున్నారు. ఆచార్య కృపలానీగారితో మద్రాసు మంత్రివర్గ వ్యవహారాలనుగూర్చి సంప్రదిస్తారు. ఫిబ్రవరి 12 వ తేదీన మద్రాసులో జరుగబోయే కాంగ్రెసేతర శాసనసభ్యుల సమావేశంలో ప్రజాపార్టీవారు అవలంబించవలసిన వైఖరిని గూర్చి చర్చించగలరు అనుకొనుచున్నారు. ప్రకాశంగారు కృపలానీగారిని మద్రాసు రమ్మని కోరివారుగాని వారు వెళ్ళలేకపోయి ఎదుట ప్రకాశంగారిని రమ్మన్నందువలనంతులుగా రేపు ఢిల్లీ వస్తున్నారు.

సమితిలో ఇటలీకి సభ్యత్వం

ఫ్రాన్సు తీర్మానము: రష్యా వ్యతిరేకణ

న్యూయార్కు, ఫిబ్రవరి 8: అయిక్యరాజ్యసమితిలో భద్రతామండలిలో ఇటలీని చేర్చుకోవలెనని భద్రతామండలిలో ఫ్రాన్సు ప్రతిపాదించిన తీర్మానమునకు అనుకూలంగా 10 వోట్లుకాగా, ఒక్కటి ఓటు ప్రతికూలంగా వుండి రష్యాప్రతినిధి తిరుగుల వ్యతిరేకరణాధికారమును ఉపయోగిస్తూ ప్రతికూలంగా ఓటియివ్వడంవల్ల తీర్మానం రద్దు అయింది. ఇటలీకి సభ్యత్వం కలుగజేయవలెనని ఇదివరకు 6 పర్యాయములు తీర్మానప్రతిపాదనలు చేయబడెను. 6 పర్యాయములున్నూ రష్యా యీ విధంగానే ప్రతిఘటించి తీర్మానాన్ని త్రోసిరాజన్నది. ఇది అయిదో సారిగా ఇటలీసభ్యత్వానికి రష్యా అడ్డు తగిలింది.

ఇటలీతోపాటు మరొక 18 రాజ్యాలకు సమితిలో సభ్యత్వం యివ్వాలని తీర్మానాన్ని ప్రతిపాదించింది. ఈ 18 రాజ్యాలలో రష్యా అనుచర రాజ్యాలు కొన్నియు మిగిలినవి పశ్చిమ రాజ్యాలలో స్నేహంగల రాజ్యాలు పైచెప్పిన రష్యను తీర్మానం ఓడిపోయింది. 6 వోట్లు ప్రతికూలంగాను 3 వోటు మాత్రం అనుకూలంగాను వచ్చాయి. తీర్మానానికి రష్యాతో పాటు పాకిస్తానుకూడా వోటు చేసింది. లిబియాకూడా సభ్యత్వం యివ్వాలని రష్యా కోరింది. రష్యా తీర్మానములో ఉదహరింపబడిన రాజ్యాలకు సభ్యత్వార్హత లేదని బ్రిటన్ వాదించింది.

మలయా భవిష్యత్తు

బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి వివరణ

కౌలాలంపూర్, ఫిబ్రవరి 7 "మలయాకు క్రమంగా సంపూర్ణ స్వయం పరిపాలనాధికారం ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. తదనంతరం కూడా మలయా కామన్వెల్తులో అంతర్భాగంగా వుండెగలదని మా విశ్వాసం" అని బ్రిటిష్ ప్రభుత్వం ఈవేళ ఒక ప్రకటన చేసింది. మలయా కాబోయే హైకమీషనరు జనరలు సెంపర్ అధికారస్వీకారం చేస్తున్న సందర్భంలో ఈ తీర్మానం చదివి వినిపించబడింది. జనరల్ సెంపర్ ఒకవంక హైకమీషనర్ గానుంటూ, మలయాలోని భూకాకా నిమిత్త వైస్రాయిగా వ్యవహరిస్తాడు.

బ్రిటిష్ కామన్వెల్త్ మంత్రితో బాజ్పాయ్ సమాలోచన

లండన్, ఫిబ్రవరి 7: భారత విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ బాజ్పాయ్ నేడు మధ్యాహ్నం బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి లార్డ్ ఇస్మేతో కలుసుకుంటారు.

గ్రామాల నివేదికను భద్రతామండలి ముందుంచే సందర్భంలో భారత ప్రతినిధి వర్గానికి సలహా ఇవ్వటానికి తమను యీరోజు పిలవలేదు.

కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా నేడు భారత హైకమిషనర్ కృష్ణమీనన్‌తో కలుసుకుని గంటసేపు సంభాషించారు.

బాజ్పాయ్ 10 వ తేదీనా, అబ్దుల్లా 12 వ తేదీనా ఇండియాకు బయలు దేరుతారు.

ఆంధ్రజిల్లాలలో ఎన్నికల రోజువారీ ఫలితాలు

జిల్లా		కాంగ్రెసు [149]	ప్రజాపార్టీ [79]	కృషికార్మికపార్టీ [61]	కమ్యూనిస్టు పార్టీ [61]	సోషలిస్టు పార్టీ [58]	నిన్నటివారు స్వతంత్రులు [58]	ఇతర పార్టీలు [30]	స్వతంత్రులు [283]	మొత్తం
పార్లమెంటు:	30	6	3	—	7	2	—	—	9	27
రాష్ట్ర అసెంబ్లీ.										
1 శ్రీకాకుళం	15	5	—	6	..	1	—	—	3	15
2 విశాఖపట్టణం	14		1	5	2	4	—	—	2	14
3 తూ గోదావరి	16	4	4	1	4	—	1	—	—	14
4 ప గోదావరి	12	2	5	—	5	—	—	—	—	12
5 కృష్ణా	12	2	—	—	10	—	—	—	—	12
6 గుంటూరు	18	3	3	—	10	—	—	—	2	18
7 నెల్లూరు	13	5	2	—	3	—	—	—	3	13
8 చిత్తూరు	12	7	1	2	1	—	—	—	1	12
9 కడప	8	3	2	—	2		—	—	1	8
10 కర్నూలు	8	3	—	1	1	1	—	—	2	8
11 బళ్లారి	8	5	—	—		—	—	—	3	8
12 అనంతపురం	9	4	2	—	1	—	—	—	2	9
13 మద్రాసు	8	4	—	—	1	2	—	—	1	8
మొత్తం సీట్లు (అసెంబ్లీ)	153	47	20	15	40	8	1		20	151

ఎన్నికల రోజువారీ ఫలితాలు

	కాంగ్రెసు	కోసలిస్టు	ప్రజాపార్టీ	జనసంఘం	యునైటెడ్ ప్రంటు	కమ్యూనిస్టు	సోషలిస్టు పార్టీ ప్రంటు	కృషికార్మిక	షెడ్యూల్డ్ కాస్టు ఫెడరేషన్	స్వతంత్రులు	ఇతర పార్టీలు	మొత్తం
పార్లమెంటు												
ప్రజాప్రతినిధులసభ	236	4	13	1	5	14	6	..	8	25	29	336
రాష్ట్ర అసెంబ్లీలు												
మద్రాసు	375	152	13	35		59		15	2	63	34	373
హైద్రాబాద్	175	93	11			—	42		5	14	10	175
మైసూరు	99	74	3	8		1			2	8		96
ఒరిస్సా	140	63	10			7				20	34	134
మధ్యప్రదేశ్	232	187	1	8		—				23	5	224
ఉత్తరప్రదేశ్	430	117	5	1		—				5	1	129
వింధ్యప్రదేశ్	60	32	9	3	2	—			1	2	3	52
హిమాచల్	36	24		3		—			1	8		36
బొంబయి	315	269	8			1			1	17	18	314
బీహారు	330	188	18	2		—				12	40	260
అస్సాం	108	69	3	3		1				12	8	96
ప బెంగాల్	238	142		12	7	25				12	21	219
కూర్గు	24	15				—				9		24
ఢిల్లీ	48	39	2		5	—				1	1	48
మధ్యభారత్	99	74	4		4	—				3	13	98
వింధ్యా	60	24		1	2	3			1	8	18	57
పంజాబ్	126	87				5				5	14	111
రాజస్థాన్	160	65	1	1	7	—		7		31	22	134
సౌరాష్ట్ర	60	55	2			—				2	1	60
తిరువాన్కూర్-కొచిన్	108	44	12		32	—				11	9	108
భోపాల్	30	26		1		—				3		30
అజ్మీర్	30	20		3		—				4	3	30
మొత్తం	2095	106	90	32	37	116	48	22	16	298	284	3144

జార్జిరాజు అంత్యక్రియలకు పబ్లికు సెలవుదినం

ఇండియా ప్రభుత్వ ప్రకటన

ఢిల్లీ, ఫిబ్రవరి 7: ఇండియా ప్రభుత్వం ఈ క్రింది విధంగా ప్రకటించింది:

జార్జిరాజు మరణమునకై ఫిబ్రవరి 18 తేదీవరకు అనగా 11 దినములు భారతప్రభుత్వము విచారసూచకముగా పతాకమును పనకు ఎత్తువరకే పట్టిక భవనములపై ఎగురవేయబడుచుండును. రేపు తేదీ మధ్యాహ్నం 1-30 గం. మొదలు పొయుంత్రిమూర్ 80 గం వరకు మాత్రము పతాకము పూర్తిగా స్వదాగ్రమునకై ఎగురవేయబడుచును. ఇంగ్లండుకు ఎలిజబెత్తురాణిగా ప్రకటింపబడే సమయం అది అగుటవల్ల పతాకము యథావిధిగా ఎగురగలదు. అదే రాణిగా ప్రకటింపబడినందుకు గౌరవార్థంగా 121 ఫిరంగులు అర్పుతు కాల్చబడును.

జార్జిరాజు అంత్యక్రియలు జరిగే రోజు పబ్లికు సెలవుదినముగా ప్రకటింపబడును. ఆరాజు శ్యాంకులు కూడా (సెంట్రల్ బిల్ ఇన్‌స్ట్రుమెంట్సు అక్టుప్రకారము) మూసివేయబడును. కాని, ఆ తేదీ యింకా నిర్ణయంకాలేదు. ఆ రాజు పట్టిక కార్పొరేషను పాయంకాలము మూసివేయబడును. ఆ రాజుమధ్యాహ్నము 12 గం కు కూడా 21 ఫిరంగులు కాల్చబడును. ఈ రీతిగా రాష్ట్ర ప్రభుత్వము అన్నింటికీ తగినవుల సంపదపడుచున్నది.

బెంగాలు ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, ఫిబ్రవరి 7: జార్జిరాజుగారి మరణమునకై ఫిబ్రవరి 18 తేదీ వరకు అనగా 11 రోజులు సంతాప సూచకముగా పట్టడియటకై బెంగాలు ప్రభుత్వం నిర్ణయించి ఆ ప్రకారంగా ప్రకటనచేసింది.

బొంబాయి ప్రభుత్వ ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 7 బొంబాయి ప్రభుత్వము 8 దినములు సంతాపమును ప్రకటించుటకు నిర్ణయించినది.

మద్రాసు ప్రభుత్వప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 7: జార్జిరాజు మరణానికి సంతాపము, ఎలిజబెత్ రాణిఅయ్యే సందర్భమున మద్రాసు ప్రభుత్వం ఈక్రింది ఉత్తర్వులు చేసింది.

రాష్ట్రమంతటా ఫిబ్రవరి 17 వరకు విచార ప్రకటన దినములుగా పరిగణిస్తారు. ఈకాలంలో ప్రభుత్వధనాల మీద పతాకాలను సగంవరకు తగ్గించి ఎగురవేస్తారు. ఫిబ్రవరి 8 తేదీన మండపంలో ఎలిజబెత్‌ను రాణిగా ప్రకటిస్తారు. కనుక ఆ రోజున మధ్యాహ్నం 1-30 నుండి మూడ్యాస్తమయంవరకు పతాకాలన్నీ పూర్తిగా ఎగురవేస్తారు. ఫిబ్రవరి 9 నుండి మరల జండాలు సగంవరకు ఎగురవేసివుంటాయి.

క్రీడా రంగం

ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్పు

బొంబాయి, ఫిబ్రవరి 7: స్వీడ్రింగ్ కప్, కార్బిలకప్ పోటీల అనంతరం ప్రపంచ టేబుల్ టెన్నిస్ వ్యక్తిగత ఛాంపియన్ షిప్పు నేడు ప్రారంభమైనవి. పురుషుల పోటీలందు వివిధ దేశాలనుండి మొత్తం 164 మంది పాల్గొన్నారు. గత సంవత్సరం యీ పోటీలో జానీలీచ్ (ఇంగ్లండు) ఛాంపియన్‌షిప్ పొందియున్నాడు. కాని నేటి మొదటి బాలుగల తరవల ఆటలలోను ఇంగ్లండు జట్టులోని వారందరు ఓడిపోయారు. కాల్గత తరవలలో యీ కింది 8 మంది గెలుపొందారు. అమెరికా (ఫ్రాన్సు), కోబర్గ్ (హంగరీ), జాక్ పోల్కీయ్ (ఫ్రాన్సు), సైడో (హంగరీ), పాటో (జపాన్), కాన్లండ్ (అమెరికా), రూత్‌వెస్ట్ (ఫ్రాన్సు), మూహ (పోర్చుగల్) రేపు యీ 8 మందిలోను క్వార్టరు ఫైనలు ఆటలు ప్రారంభమవుతాయి. ఇండియాజట్టుకూడ మొదటి బాలుగల తరవలలోనే ఓడిపోయింది. బాలుగల తరువతరవచ్చిన ఇండియా ఛాంపియన్ టి కిరు కెంగం, లాజ్ పోల్కీయ్ (ఫ్రాన్సు) చేతిలో ఓడిపోయారు. స్త్రీల పోటీలందు నేడు మొదటి రెండవ తరవలలో యీ కింది వారు గెలుపొందారు. ఎ శాలాసూ (దక్షిణ అఫ్రికా), యుంగ్ (హాంకాంగ్) టి ప్రిట్సి (ఆస్ట్రియా), ఇ పాసి (హంగరీ), హెచ్ ఇలియట్ (స్కాట్లండు), కాథెరిన్ కెస్టు (ఇంగ్లండు), పయోర్ సుల్తానా (ఇండియా), లిండా బ్రౌర్ (ఆస్ట్రియా), మిసెస్ జాకిర్ వాలా (ఇండియా), ఎం ఫ్రాంక్సు (ఇంగ్లండు), ఎస్ హాజ్ (దక్షిణ అఫ్రికా) మిస్ ఎ దుర్గాణి, (ఇండియా), టి నిషాముకా (జపాన్), జి ఫర్కాస్ (హంగరీ) స్త్రీల పోటీలలో రేపు క్వార్టరు ఫైనలుముందు ఆటలు, క్వార్టరు ఫైనలు ఆటలు జరుగుతాయి.

ఆంధ్రరాష్ట్ర బరువు ఎత్తు పోటీలు

విజయవాడ, ఫిబ్రవరి 7: ఆంధ్రరాష్ట్ర ఏమెచ్యూర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు 18 వ తేదీ బుధవారం నాడు మధ్యాహ్నం 12 Ko లకు ఇక్కడి జనతా టాకీసులో యువకరంగయ్యప్పారావుగారి అధ్యక్షతనున ప్రారంభమవుతున్నవి. ఈ పోటీలలో శ్రీ తుళ్వరరావు, శ్రీ హెచ్ ఎస్ కిరికారావు, ఎ కె కంగా మున్నగు వారు పాల్గొంటున్నారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయులుగా విజయం పొందువారిని మద్రాసులో జరగబోవు అఖిలభారత పోటీకు ఆంధ్రరాష్ట్ర ప్రతినిధులుగా అధికారపూర్వకంగా పంపెదరు.

కావలెను

కంభంలో (కర్నూలు జిల్లా) మా ఆంధ్ర దైనిక, వచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు స్టాకిస్టు కావలెను.

ప్రకటన

కందుకూరులో (నెల్లూరుజిల్లా) మా ఆంధ్ర దైనిక, వచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ K వెంకటాచలయ్యగారి స్థానే శ్రీ P R K మూర్తిగారి (Radhakrishna Medical Emporium) 9 2 53 నేడు నుండి నియమించడమైనది.

మేనేజరు, ఆంధ్రపత్రిక





ఉ చి త ము

మీ తిరకవేళలో కొదిగా శ్రమతీసుకుంటే మీకు ఒక 17 జ్యాయత్సు గల రోల్డ్‌గోల్డ్ చేతిగడియారము (కంపెనీ గ్యారంటీ కల్గినది) పూర్తిగా ఉ చి త ం గా పొందగలరు వివరాలకు మాకు వ్రాయండి:

విజయరాజా వాచ్‌కంపెనీ,
89 బ్రాడ్‌వే విధి
పోస్టుబాక్సు 2357 బొంబాయి 2
నుంచి తీసి, కనిపెడుకు మీద ఇండియా అంతటా ఏజంట్లు కావాలి

ఉబ్బసం, రొమ్ముపడిశం తక్షణం ఉపశమిస్తుచటానికి

బ్రాంక్రాస్మిన్ ఎలిక్సిర్

తయారుచేసినవారు

విల్‌ఫ్రెడ్ పెరీరా లిమిటెడ్,
కెమిస్టులు
మద్రాసు & బొంబాయి

నరసరావుపేట మునిసిపాలిటి, మునిసిపల్ అకౌంటు కోడ్ 177-వ ఆర్టికల్ సవరించిన ప్రకటన

ఇందు మూలమున తెలియజేయునదేమనగా, 1952 వ సం॥ ఫిబ్రవరి నెల 20 వ తారీఖు ఉదయము 9 గంటలకు నరసరావుపేట మునిసిపల్ ఆఫీసులో మునిసిపల్ కౌన్సిలువారి ఎగ్జిక్యూటివ్ అధికారి తీర్మానమునిసిపల్ ఆఫీసు భవనములో మా రెవెన్యూటుల బండ్ల దొడ్లు, ప్లాటఫారమ్సు, గ్రౌండ్ రెంటుసుములు వసూలు చేయుటకు సంవత్సరమునకు 1952 53 సంవత్సరమునకు పరిహారంగ మైన ఏలము వేయబడును. కంట్రాక్టు కమిటీవారివల్లగాని, కౌన్సిలువారివల్లగాని ఏలము ఖాయము చేయబడనియున్నది. ఏలములో పనాలు చేయగోరువారు ఏలమున పాట పాడుటకు ముందుగా నిర్ణయింపబడు సొమ్ము చెల్లించవలెను. ఏలము షరతులు యితర వివరములు మునిసిపల్ ఆఫీసులో పనిచేయు కాలమున చూచుకొనవచ్చును లేదా దరఖాస్తు పెట్టి తెప్పించుకొనవచ్చును.

కె రామనాథం,
31-1-52 కమిషనరు
మునిసిపల్ ఆఫీసు, నరసరావుపేట

ప్రకటన

సర్వజన పరోపకారులకు

తెలియజేసుకోడమేమనగా శింగరాయపాలెం బావాజీ మతంకన్నను పెంటపాడు వైరాగి మతముకన్నను శ్రీ మహంతు నిర్వాణిరామచరణదాసు బావాజీ మతం గొప్పదిగా వుండియున్నది. శ్రీ మహంతువారికి యిప్పుడు సుమారు 20 రోజులనుండి శరీరారోగ్యమువెడి బాలాజ్వరపీడ యున్నది. మనుష్యులయందు స్మారకంతప్పియున్నది. గనుక కొందరు స్వార్థపరులు శ్రీమహంతు నిర్వాణిరామ చరణదాసు బావాజీవారి పేరున కొన్ని దస్తావేజులున్ను కవుళ్లు వ్రాయించుకొనివారిచేత వ్రేలుము దలున్ను వేయించుకొనుటకు ప్రయత్నం చేయుచున్నారు. నేను శ్రీ మహంతు నిర్వాణిరామచరణదాసు బావాజీ వారికరవున జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ యేజంటును. 2 సంవత్సరాలనుండి యున్నాను. నా పేర 1890 సంవత్సరం జనవరి 7 వ తేదీ జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ వ్రాయించి రిజిస్టర్ చేసి యిచ్చియున్నారు. గనుక నదరు శింగరాయపాలెం మఠం మహంతువారి కాలము యావత్తు వ్యవహారములు నేనే చేయుచున్నాను. గనుక శింగరాయపాలెంలో వున్నటువంటి భూములు మఠానికు వారసులు లేని దస్తావేజులున్ను కవుళ్లు గాని యితర యెట్టి కాగితములుగాని చెల్లనేరవని విన్నీ-అట్లు దస్తావేజులు కవుళ్లు వ్రాయించుకొనినట్లయితే యిందు మూలమున తెలియజేయడమైనది.

శ్రీ మహంతు నిర్వాణిరామ చరణదాసు బావాజీ వారికరవున జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ యేజంటు

ఎస్ నారాయణదాసు,
28 1 52 బావాజీ
పిం రాయ పాలెం
బావజీ మఠం

కుష్ఠు * బొల్లి

ఎన్నో రకాలుగా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీతో చికిత్స క్యాటలాగుకు చిరునామా జి వి పిడి అండ్ కో, రిజిస్టర్డు "భారత్ ఆశ్రమము" గోపాలపురం, తూ గోదావరి

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty Street Madras

అనంతపురంజిల్లాకోరెవెన్యూబోర్డు సభ్యుని పర్యటన

క్షామవిచారణకై జరుగగల కార్యక్రమాలు

అనంతపురం, ఫిబ్రవరి 8: రెవెన్యూ కమిషనర్‌లోనిర్ శ్రీ లూకాలాలోనూ ఏర్పడ్డ క్షామపరిస్థితులను స్వయంగా తెలుసుకొనేందుకు రెవెన్యూబోర్డు సభ్యుడు టి ఎస్ ఎస్ రాఘవన్ గారు గత యీడు రోజులుగా పర్యటిస్తున్నారు. రాయలసీమ జిల్లా కలెక్టరు టి కె కేశవ్, రెవెన్యూడివిజనల్ అధికారి ఎం జి సుబ్రహ్మణ్యం, జిల్లా పరిషత్ అధికారి బి ఎస్ రావు గారు తదితర అధికార ప్రముఖులు కూడా పర్యటించారు. హిందూపురం, మడకశిర, రెవెనుకొండ, ధర్మవరం, తాడిపత్రి తాలూకాలలోని 85 గ్రామాలను యిప్పటివరకు చూచారు. కదిరి తాలూకా గ్రామాలను నేడు చూపబోతున్నారు.

ఈ పర్యటన సందర్భంలో క్షామపీడితమైన యీ తాలూకాల ప్రజల స్థితి, పశువులస్థితి విచారకరంగా వున్నాయనీ, ప్రభుత్వ సహాయం చేయవలసిన అవసరం ఏర్పడినట్లు తమకు తోచిందనీ రాఘవన్ గారు అన్నారు.

పనులు లేనివారికి పనులు కల్పించేందుకు, జిల్లాలో నీటివసతులను అభివృద్ధి చేసేందుకుకూడా వుపయోగపడే విధంగా మైనర్ యిరిగేషన్ పనులను ప్రారంభించటాన్కు ఆయన ఎక్కువగా ఆమోదిస్తున్నారు. ఇట్టి పనులను అవకాశం లేనిచోట్లలో మాత్రమే రోడ్డుపనులు ప్రారంభించవచ్చు నని ఆయన అభిప్రాయపడుతున్నారు.

తగినంత ఆహారధాన్యాలను నిలువ వుంచేందుకు అన్నివిధాలా ప్రయత్నిస్తామనీ, అదనపు చౌకధరలనడిపోలు స్థాపించే విషయం త్వరితానికి విజేతాల నుంచి రాగల ఆహారధాన్యాల మొత్తాలపై ఆధారపడివుండేలదని చెప్పారు. జిల్లాలో యిప్పుడు లభ్యమయ్యే పశుగ్రాసం యింకా ఒకటి రెండు నెలలపాటు సరిపోవచ్చునని, తదనంతరం యితర జిల్లాలనుంచి తిరుమతి జరుగుతుందనీ చెప్పారు.

పత్రికా ప్రతినిధులు ఆడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, ప్రస్తుతం ప్రభుత్వానికివున్న ఆర్థిక పరిస్థితిలో బావుల పబ్లిక్‌డిలీస్కీము పునరుద్ధరింపబడక పోవచ్చునని చెప్పారు.

రాఘవన్ గారు కదిరితాలూకా పరిస్థితులు కూడా చూచుకొని ప్రభుత్వానికి నివేదిక సమర్పించగలరు.

పతికొండ తాలూకాలో క్షామ పరిస్థితులు

పత్తికొండ, ఫిబ్రవరి 6 శ్రీ ధర్మశేఖర్మగారిలా వ్రాస్తున్నారు "గత సంవత్సరం వర్షాభావమువలన పత్తికొండ తాలూకాలోని పెరవలి, పత్తికొండ ఫర్కాలలో పంటలు చెడి క్షామము ఏర్పడినది. పేరుకెవగకు తెగులు తగిలి పూర్తిగా చెడి విత్తనం కొయులుకూడ పండలేదు. గుంగారి భాన్యం తగినంతగా వేసుకోక వ్యాపారపు పంట వేరుశెనగను అధికంగా వేసుకొన్నదాని వల్ల తగినంత ధాన్యము పంటలేక పోవడమేకాక పశువులకు మేతకూడ కరవైంది. పల్లకొండి ధూములలోని హిందూగారి తెల్లజొన్న ప్రతి పంటకూడ పంటకూడనివలు లేవు. తెల్లజొన్న పైరు తలలయెండిపోతున్నాయి. ప్రతి పల్లకారీలూతి, కాయయెండిపోతున్నది.

ప్రభుత్వం పరిస్థితులు విచమించకుండావుండుటకు గాను తాలూకాలోని పెరవలి, పత్తికొండ ఫర్కాలను కరువుప్రాంతంగా ప్రకటించి శిస్తు వసూళ్ళను ఆపుదలచేయాలి. పశువుల మీతకు గడ్డి డిపోలను పెట్టించాలి. పాటకజనం తిదితిర వ్యవసాయ కూలీలకు పనులు కల్పించుటకు మైనరు, యిరిగేషన్ తిదితిర రోడ్డు రిపేరు మొదలైన కరువు నివారణ పనులను ప్రారంభించాలి.

రైతుకూలీ లోకసేవక సంఘం

విజయనగరంలో స్థాపన

విజయనగరం, ఫిబ్రవరి 8 నేడు ఇక్కడ జరిగిన జిల్లా రైతుకూలీల మహాసభలో "ఆంధ్ర రైతుకూలీ లోకసేవకసంఘం" అనే పేరిట ఒక కొత్త సంఘాన్ని స్థాపించారు. ఇప్పుడు పెద్ద భూస్వాములయిన శ్రీ కోట్యూరు, అప్పుడుదొర, శ్రీ లీలాపు, సూర్యనారాయణరెడ్డిగార్లు ఆహ్వానంపై ఈమహాసభ సమావేశపర్చబడింది. మహాసభకు కసిరెడ్డి నారాయ్య, సింగంపెటి సత్యనారాయణదొర, కలిగట్ల సూర్యనారాయణబాబుడు, బొల్లి చినసత్యనారాయణ మొదలగు అనేక రైతుకూలీలు హాజరయారు. శ్రీ మండల ఎర్రబాయుడుగారు సభకు అధ్యక్షతవహించారు.

సభా ప్రారంభంలో శ్రీ లీలాపు సూర్యనారాయణరెడ్డి, శ్రీ వేదుల జగన్నాథరావుగార్లు సంఘ నిర్మాణం, దాని ఆవశ్యకతనుగురించి ప్రసంగించారు. శ్రీ జగన్నాథరావుగారుమాట్లాడుతూ ఈ సంఘం రాజకీయాలకు దూరంగావుంటూ, గ్రామ పురోభివృద్ధికి కృషి చేస్తూ, రైతూ కూలీ పోరులకు సహాయపడేదిగా వుంటుందని చెప్పారు. మరికొందరు రైతుకూలీలుకూడా ప్రసంగించినతరువాత తిరిగి జిల్లా కమ్యూనిస్టు కార్యకర్తలు వల్లభరావు, డి సి శాస్త్రి (కాంగ్రెసు) గారు తాముకూడా మాట్లాడడానికి అవకాశం ఈయవలసినదిగా కోరారు. సమావేశం త్వరగా ముగిసిపోగూడదు తున్నామనీ, మరి ఎవరూ ప్రసంగించరాదనీ సమావేశకర్తలు అన్నారు. దానిపై సభలో అలజడి కలిగింది. సభలో కొందరు లేచి వల్లభరావుగారిని కూడా మాట్లాడనీయవలసిందిగా కోరారు. కాని సమావేశకర్తలు అందుకు అంగీకరించకపోవుటచే శ్రీ వల్లభరావుగారు సమావేశం నుంచి నిష్క్రమిస్తూ "అనేక సంవత్సరాలనుంచి కార్మిక కర్షకులకోసం జిల్లాలోపాటుపడుతూ, వారికోసం కైలీకులుకూడా వల్లిన తపకు రైతుసమావేశంలో మాట్లాడే అవకాశం ఈయకపోవడం గర్హిస్తున్నాను" అన్నారు. శ్రీ వల్లభరావుగారితో పాటు సుమారు నూరుమంది సభికులు సమావేశంనుంచి లేచి వెళ్లిపోయారు. తరువాత సభలో సుమారు 50 మంది సభ్యులతో ఒక "ఆడ్ హాక్ కమిటీ" ని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి శ్రీ బాలి చినసత్యనారాయణగారిని కన్వీనరుగానూ, శ్రీ వేదుల జగన్నాథరావుగారిని కోశాధికారిగానూ ఎన్నుకున్నారు. (స్వ వి)

ఆంధ్రరాష్ట్ర ఆదిమవాసి సంఘం

గుంటూరు, ఫిబ్రవరి 8 ఆంధ్రరాష్ట్ర ఆదిమవాసి సంఘం కార్యవర్గ సమావేశము సాధారణ సమావేశము నిన్న ఆరండల్ పేటలోని ఏనాది బాలికల హాస్టలులో పన్నెలకంటి రాఘవయ్య అధ్యక్షతను జరిగింది. జేమ్సు పండిట్ గారి మృతికి సంతాప తీర్మానం చేశారు. కొందరు సంఘ సభ్యులు, కార్యవర్గసభ్యులు చాలా సమావేశాలకు రానందువల్ల వారి సభ్యత్వాలను రద్దు చేసి ఆ స్థానాలలో వేరొకరిని నియమిస్తూ తీర్మానాలు చేశారు. కాంగ్రెసు సంస్థపట్ల యీ సంఘానికి గల విశ్వాసాన్ని ఫిల్లడిస్తూ సర్వోదయ ఆంధ్రరాష్ట్ర స్థాపనద్వారానే ఆంధ్రలో కాంగ్రెసు ప్రజాదరాన్ని పొందగలదని సూచించారు. ప్రజల యిక్కట్లకు కారణభూతమై, అధికారులను ప్రలోభిపరుస్తూన్న కంట్రోల్సును తొలగించమనికూడా ప్రభుత్వాన్ని కోరారు.

కడపజిల్లా మాజీసైనికుల సంఘ సమావేశం

కడప ఫిబ్రవరి 6: మాజీసైనికుల విడ్డిల వుపయోగార్థం వసతి గృహ నిర్మాణానికిగాను అదనపు గ్రాంటును యిమ్మని యుద్ధానంతర పునర్నిర్మాణ సంఘాన్ని కోరుతూ యీ జిల్లా మాజీ సైనికుల సంఘంవారు యిటీవల జిల్లా కలెక్టరు సి వివేకానందమూర్తిగారి అధ్యక్షతన సమావేశమైనప్పుడు తీర్మానించారు. ఈ సమావేశంలో ఆర్మీ స్టైంటు రిక్రూటింగ్ ఆఫీసరు కెప్టన్ గోవిందస్వామి పాల్గొన్నారు. మాజీ సైనికులకు యీయదగ్గ భూముల విషయాలు అందచేయమని ఆయా తాలూకాధికారులను కమిటీవారు కోరారు. మాజీ సైనికుల విడ్డిలకోసం కట్టే వసతి గృహాన్ని విశ్వనాథపురంలో నిర్మించాలని ప్రతిపాదించబడింది. అక్కడి వున్న 1 ఎకరం 40 సెంట్ల భూమిని మాజీ సైనికుల వినియోగానికి యిమ్మని కలెక్టరును కోరారు. (స్వ వి)

విడదవోలులో దొంగతనాలు

విడదవోలు ఫిబ్రవరి 6 గత శనివారం రాత్రి పానిక ప్రముఖుడు, ప్రజాసేవకుడు అగు విశాల పురుషోత్తంగారియింట్లో, అర్ధరాత్రి దొంగలు పడి సుమారు రెండువేలరూపాయల విలువచేయు, రెండు బంగారు పూమాన్లు దొంగిలించిపోయారు. కిటికీలకువున్న వూచలువంచి, లాగివేసి లోపల ప్రవేశించినట్లు తెలియుచున్నది. స్థానిక పోలీసువారు కేసు దర్యాప్తు చేస్తున్నారు. యింతవరకు ఆచూకీ తేలలేదు.

యీ మధ్య ప్రతిరోజూ ఎక్కడనో ఒకచోట యిట్టి దొంగతనములు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

విశాఖజిల్లా వుపాధ్యాయసంఘ సమావేశం

అనకాపల్లి, ఫిబ్రవరి 8: విశాఖజిల్లా వుపాధ్యాయసంఘ సర్వసభ్య సమావేశం నేటివుదయం యిక్కడ జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి కోరాడా సీతారామశాస్త్రి పరిశీలకులుగా జరిపించారు. సమావేశానికి ప్రదర్శనాన్ని జాన్‌పెర్ల వెంకట్రావుగారు ప్రారంభింపచేశారు.

సాయంకాలం డా॥ బి రామకృష్ణారావుగారి అధ్యక్షతను జరిగినసభలో గౌహాతి విశ్వవిద్యాలయంలో విద్యాశాఖాధికారి డా॥ డి రామకృష్ణయ్యగారు, స్వతంత్ర భారతంలో వుపాధ్యాయుని పాత్రను వివరించారు. నూతన పంచవర్షప్రణాళికా సంస్థాధ్యక్షులుగా ఎ ఎల్ నారాయణరావు, వుపాధ్యక్షులుగా కె రామదాసు, ఎం వి ఎస్ కామేశ్వరరావు, డి యజ్ఞేశ్వరరావుగార్లు, కార్యదర్శులుగా చాపలి సన్యాసిరావు, ప్రక్కి వెంకటరమణయ్యగార్లు ఎన్నికైనారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ అధీనంలోని ప్రాంతానికి ప్రత్యేకం ఉపకులపతి ఎడ్యుకేషన్‌బోర్డు నొకదాన్ని నిర్మించాలనీ, వుద్యోగవిరమణానికి 55 కాకుండా 60 వ ఏడువరకూ వుపాధ్యాయులకు అవకాశ మివ్వాలనీ, అందరు వుపాధ్యాయులకు పెన్షన్, ప్రావిడెంట్ ఫండు, ఫీజు హాఫ్ రాయితీలు ఏర్పరుచాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. (స్వ వి)

బందరులో హిందూ కాలేజి సంఘసేవకుల స్నాతకోత్సవం

బందరు, ఫిబ్రవరి 8 స్థానిక హిందూకాలేజి పౌరసేవ సర్వీస్ లీగు వారి స్నాతకోత్సవం నిన్న సాయంకాలం చిట్టా బాలకృష్ణశాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. వయోజన విద్యాబోధన పద్ధతులలో శిక్షణనొందిన 160 మంది కాలేజివిద్యార్థులు, విద్యార్థినులకు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు యోగ్యతాపత్రాలను పంచిపెట్టారు. సోషల్ సర్వీస్ లీగు కార్యక్రమాన్ని ఆయుష్మదంగా కొనసాగించినందుకు లీగు వుపాధ్యక్షుడు బి మత్తు అయ్యరుగారిని, కాలేజి అధికారులను హరిసర్వోత్తమరావుగారు అభినందించారు. మద్రాసు ముఖ్యమంత్రి కుమారస్వామిరాజా, కేంద్ర విద్యాశాఖామంత్రి కార్యదర్శి హుమయూన్ కబీర్, బి ఐ ఐ ఎస్, యు ఎస్ ఐ ఎస్ (మద్రాసు)ల ప్రతినిధులు, మద్రాసు విద్యాశాఖ డైరెక్టరు డి ఎస్ రెడ్డి, కైబ్రిల్ స్పెషల్ ఆఫీసర్ ఎల్ బుల్లెయ్యగార్లు పంపిన పత్ర సందేశాలను సభలో చదివారు. లీగు లీడరు టి శేషరావుగారు గత సంవత్సరం లీగు జరిపిన కార్యక్రమాన్ని వివరిస్తూ నివేదిక చదివారు. కాలేజి విద్యార్థులు వాద్యపమ్మేళన ప్రదర్శనం, నృత్యప్రదర్శనం గావించారు. (స్వ వి)

తెనాలి విశ్వబ్రాహ్మణ విజ్ఞాన సమితి

తెనాలి, ఫిబ్రవరి 1 స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘంవారు తెనాలి కాలేజి భవనంలో 27 1-52 వ తేదీన విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘాధ్యక్షులు శ్రీ అండలూరి అప్పారావుగారి అధ్యక్షతను సమావేశమై తెనాలి పట్టణ విశ్వబ్రాహ్మణ విజ్ఞాన సమితి అను పేర సంఘమును నెలకొల్పుతూ తీర్మానించారు. రామ్రిమతము పలు తావులనుండి విశ్వబ్రాహ్మణులు సమావేశమును విజయవంతంగా జరగాలనే సందేశాలు పంపారు. సమితి తొలి కార్యదర్శిగా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు.

అధ్యక్షులు శ్రీ వజ్రాల ముఖలింగాచార్యులు, ఉపాధ్యక్షులు శ్రీ యేలేశ్వరాచార్యులు, కార్యదర్శి శ్రీ పెద్దపట్టి సుబ్బారావు, సహాయ కార్యదర్శి పొన్నపల్లి వెంకటేశ్వరరావు, కోశాధికారి పట్నాల భాస్కరరావుగార్లు సభ్యులు, శింహాద్రి విశ్వనాథాచారి, తమిరి శింహాచలం, వజ్రాల శివరామయ్య, అత్తిలూరి నిరజబ్రహ్మం, వజ్రాల పాంబశివరావు, శంబాని సత్యనారాయణ, కొమ్మూరి సూర్యనారాయణ, మేడూరి పరమేశ్వరరావు, వెన్నాతప్పుల వెంకటరాజాగార్లు.

తెనాలి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో నవగ్రహప్రతిష్ఠ

తెనాలి ఫిబ్రవరి 1 ఇచటి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిన్న మధ్యాహ్నం 1 గంటకు శ్రీ వింధ్యవాసిని లక్ష్మీగణపతిసహిత ఆదిశ్యాది నవగ్రహ ప్రతిష్ఠ జరిగింది. స్థానిక వైశ్యప్రముఖులు శ్రీ పంగా వెంకటేశ్వరు, శ్రీ అప్పం నాగభూషణం, శ్రీ కొమ్మూరి హనుమంతరావు, శ్రీ కొమ్మూరి కాశీవిశ్వనాథం, శ్రీ త్రిపురమలు లక్ష్మీనారాయణ, శ్రీ అడ్డాపల్లి కాపయ్య, శ్రీ కోట అంజయ్య యిమ్మడి సురనాథం, కొమ్మూరి వెంకటరాధాకృష్ణమూర్తి, శ్రీ పేరుల సుబ్బారావు, శ్రీ పొన్నూరు సత్యనారాయణగార్లు విగ్రహ ప్రతిష్ఠకు తోడ్పడ్డారు. స్థానిక శిల్పప్రముఖులు శ్రీ చిన్నాల రంగారావుగారు విగ్రహములను తయారుచేశారు. మంత్రి కంగా ఆగమసూత్ర ప్రకారం ప్రతిష్ఠ జరిగింది. (స్వ వి)

బందరులో అగ్నిప్రమాదాలు

బందరు ఫిబ్రవరి 4 నిన్నటి తాలూకా కోమాటిపాలెంలో నిన్న 35 ఎకరాల రెల్లుపీడు అగ్నికి ఆహుతి అయింది. నష్టం రూ 20 వేలు కన్నా ఎక్కువ పైబడి వుంటాయి.

అంబారయ అగ్రహారంలో ఒక ఇంటికి నిప్పు అంటుకొని ఒక వేయి కిమ్మతుగల సామానులు తిసులబడిపోయాయి. అగ్నిమాపకదళం వారు వెంటనే వచ్చి నిప్పు ప్రక్కలయిందుకు పాకకుండా అరికట్టారు.

చిలకలపూడిలో గ్రొత్తగా కట్టిన ఒక యిల్లు కాలిపోయింది. అగ్నిమాపకదళం అయింటిలో నిలింతి భాగాన్ని కాపాడ కలిగారు.

బందరులో బియ్యం అమ్మకం

బందరు, ఫిబ్రవరి 2 ఈ పట్టణంలో రోజుకు 15, 16 టన్నుల బియ్యం అమ్మవలసివుండగా 4, 5 టన్నులు మాత్రమే అమ్ముడు పోతున్నాయని గత 26 వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రకటించాము. ఈ రోజుతో అంతిమాయన్న వారంలో అమ్ముకోవలసిన టన్నుల నుంచి 2½ టన్నులకు పడిపోయింది. అంటే సుమారు 13 టన్నుల బియ్యం (105 బస్తాలు) ప్రభుత్వానికి పరిచార్జి, అమ్మకం వసూలు చెల్లించకుండానే రైతునుంచి ప్రజలకు చేరిపోతున్నాయి. జిల్లాలో అసాములు రెవ్యూ పర్మిట్ లేకుండా ధాన్యం కొనీ, బియ్యం కొనీ అమ్ముడు కాకుండా చూచేందుకు ప్రభుత్వం స్పెషల్ డిప్యూటీ తహసీల్దారు నొకరిని నియమించారు. కానీ, యీయన ఒక్కరు ఏమి చేయగలరు?

బందరులో పంచదార కొరత

బందరు, ఫిబ్రవరి 4: ఈ పట్టణములో పంచదారదరఫరాలేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పంచదార నిల్వ వుండికూడా వినిమయదారులకు అందచేయాలనికోరికలలో ఉత్తర్వులు యివ్వకపోవడం యీ యిబ్బందికి కారణమని తెలుస్తున్నది.

అట్టాబరు, నవంబరు కోటాపర్మిట్ యింకా నిల్వయుండుటచే, టోకువర్తకులకు వ్యాపారవసం కలుగుచున్నదనియు, ప్రస్తుత కోటాపర్మిట్ విశేషమా 1 8-10 లకు అమ్ముతుంటే, అట్టాబరు, నవంబరుపర్మిట్ పై స్పెషల్ పర్మిటుల పంచదార విశేషమా 1-7-8 కి అమ్ముటంజర్గి, ఈ హెచ్చుచార్జి టోకు వర్తకులు అదనముగా వసూలు చేస్తున్నారాయని ప్రశ్నించుట జర్గుచున్నదని రూఢిగా తెలియుచున్నది.

ఆంధ్రరాష్ట్ర గ్రంథాలయ సంఘ సమావేశం

గుంటూరు, ఫిబ్రవరి 4 ఆంధ్రరాష్ట్ర గ్రంథాలయ సంఘ సమావేశం నేడిక్కడ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను జరిగింది. సంఘ వుపాధ్యక్షుడు మూలేపల్లి రామచంద్రశాస్త్రిగారి మృతికి సంతాప తీర్మానం చేశారు. కార్యవర్గ సభ్యులుగా జె వి సుబ్బారావు, పి బాపిరాజు, ఎ త్రినివాసరావు, మ కృష్ణమూర్తి, పల్వేశలింగం, డా॥ కె సుబ్బరాజు గార్లను, సహాయ కార్యదర్శిగా ఎల్ వెంకట్రావుగారిని తీర్మానించారు.

ఆంధ్ర రాష్ట్ర గ్రంథాలయము, ఆంధ్రరాష్ట్ర వయోజన విద్యాప్రచార కోశ్వాలు అడుసుమిల్లి శ్రీనివాసరావుగారి ఆహ్వానాన్ని ఆనుసరించి మే నెలలో వేలూపాలెంలో జరుపనిశ్చయించారు. అధ్యక్షుడు, కార్యదర్శి శ్రీనివాసరావుగారితో కూడిన దీక్షా వుపసంఘాన్ని నేమించారు.

29వ ఆంధ్ర రాష్ట్ర గ్రంథాలయ వార్షిక మహాసభ కూడా మే నెలలో నే నెలూరు జిల్లాలో కాని, విశాఖ జిల్లాలో కానీ జరుపాలని నిశ్చయించుకొన్నారు. (స్వ వి)

కావలెను

తెలుగు పైరు రైతులు కలిగిన

ఒక టైప్‌రైటు కావలెను. వివరములకు: ప్రొఫెసర్, పిఠాపురం, జమీందారు, ఏలూరు (ప గో జిల్లా)

కోర్టు ఉత్తరువుపై ముఖ్యమంత్రి జోక్యం

అనుమతింప వీలులేదని హైకోర్టు తీర్పు

హైదరాబాదు ఫిబ్రవరి 6 రాష్ట్రముఖ్యమంత్రిని వ్యాయ నిబంధనలను నిర్బంధములగా కొలదిన్ని పేసి వ్యవహారాలను ప్రత్యేకంగా పరిష్కరించ నివ్వలేవని న్యాయమూర్తులు కమార్ జాన్, విఠల్ రావు దేశ్ పాండేగార్లు (హైదరాబాదు హైకోర్టు) ఎన్నడో ఏకేండ్లవాడు దొంగతనం పోయిన ఒక నిలువైన వ్రాతిప్రతిని కొందిన కేసులో హైదరాబాదు ప్రధాన మేజస్ట్రేటు, రెండవ మేజస్ట్రేటులు చేసిన ఉత్తరువును కొదంటూ దాఖలైన ఒక రివిజన్ దరఖాస్తును అమోదిస్తూ ఉద్ఘాటించారు. పయ్యడ్ మూసేజ్ రిట్స్ అనే అతడు అ వ్రాతప్రతిని (సుప్రసిద్ధ పర్షియన్ కవి షేక్ సాదీకి చెందింది) దొంగిలించుకు పోయి సర్ కవస్జీ జహాంగీరు కు (బొంబాయి) లకు అమ్ముకొన్నాడట. అముదాయి అప్పటికంటే పరాధీలో ఉన్నాడు. సొమ్మన్ని రికార్డు చేయడానికి సదరు వ్రాతిప్రతిని హైదరాబాదుసిటీ క్రిమినల్ కోర్టువారు బొంబాయినుంచి తెప్పించి, రక్షణ అరెస్టుకు ఉత్తరువు జారీచేశారు. కాని అతడు పరారీలోఉన్నందున కేసును పైలునుంచి తిప్పించడానికి, వ్రాతిప్రతిని వాపసుచేయడానికి కోర్టువారు ఉత్తరువుచేశారు. ఏడుసెలల తర్వాత సదరు వ్రాతిప్రతిని బొంబాయి ప్రధాన రాజధాని మేజస్ట్రేటుకు వాపసు చేయవలసిందిగా ముఖ్యమంత్రి మేజస్ట్రేటును ఆదేశించారు. తిదనుసారంగా దాని వాపసుకు మేజస్ట్రేటు ఉత్తరువుచేశారు. అందుమీదట పయాదియా (గ్రంథాలయ సూపరింటెండెంటు (అక్కడనుంచే దొంగతనం జరిగింది) మేజస్ట్రేటు ఉత్తరువును, అధిక్షేపిస్తూ, వ్రాతిప్రతి తిరిగి బొంబాయికి పైళ్లకుండా నిలిపివేయవలసిందిగా కోరుతూ ప్రధాన మేజస్ట్రేటుకు విన్నవించుకొన్నాడు. ముఖ్యమంత్రి ఉత్తరువుతోనే రాజా చేయడానికి రెండవ మేజస్ట్రేటు తన నిస్సహాయతను వెల్లడించాడు. ప్రధాన మేజస్ట్రేటుకూడా పై ఆయనతో ఏకీభవించాడు. అందుపైన దరఖాస్తుదారు హైకోర్టుకు విన్నపం చేసుకొన్నాడు. వారు దాని సంగీకరించి, మేజస్ట్రేటు ఉత్తరువును రద్దు చేసి, యథాప్రకార స్థితికి ఉత్తరువు చేశారు.

రేడియో

ఫిబ్రవరి 10 ఆదివారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగువారి 7 15 మద్రాసు (వి) వరకు 7 30 మద్రాసు (ఎ) వరకు 8 అంగ్లమువారి

మ॥ 1 మద్రాసు వరకు 1 30 మద్రాసు (ఎ) వరకు 1 40 హిందీలో వా॥ 1 50 తెలుగువారి 4 టొమ్మరిలు

సా॥ 5 30 కా॥ రామకృష్ణారావు హిందుస్థానీ గాత్రవాద్య గీత 5 50 ఆదుకూరి యోగరాయలశాస్త్రి వయోలిన్ 6 10 వానిత్ర ప్రసరణ వాతావరణము 6 20 గీతమంజరి (వి) 6 30 గ్రామసీమల కార్యక్రమం 7 తెలుగువారి 7-15 గ్రామసీమల కార్యక్రమం 7 30 కా॥ రామకృష్ణారావు హిందుస్థానీ గాత్రసంగీతం 7 45 పోటీ ఆటల సమీక్ష పి వి వరదరాజు కె కేశవ వివరణలు సాహిత్య పరిచయం 8 అంగ్లమువారి 9 15 గ్రోకరు కోరిన పాటలు (వి) 9 30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7 30 ఉదయగానము (వి) 8 అంగ్లమువారి

మ॥ 1 కరణం విమల ఆర్కెస్ట్రా కచేరీ 1 30 గీతమంజరి (వి) 1 40 హిందీలో వా॥ 1-50 వీణా సంగీతం (వి) 2-10 వీణావాద్య విద్యార్థులు 2-15 ఆలపించిన విద్యార్థుల వాణీకల రాగమాలిక 3 అంగ్లగాన అనుదాన కీర్తనలు 4 మంత్రోపదేశము కార్యక్రమం 4 15 కన్నడమున వార్తలు 4-30 పాశ్చాత్య సంగీత (వి)

సా॥ 5-30 ఎం ఎల్ కృష్ణమూర్తి 6 అంగ్లమువారి వా॥ 6-10 సాధిక క్రమసంగీత వాతావరణము 6-15 పి ఎస్ రాజాయ్య 6 45 ఎస్ ఎం లోకనాథన్ పి ఎస్ కల్యాణము దరం 7-30 గీతమంజరి (వి) 7-45 (వి) వరకు 9 అంగ్లమువారి వా॥ 9 15 అంగ్లమువారి క్రమసంగీతం 9 30 కడలూర్ ఎం సుబ్రహ్మణ్యం 9 45 పాశ్చాత్య సంగీతం (వి) 10 30 ముగింపు

మద్రాసు (వి)

ఉ॥ 7 తెలుగువారి వా॥ 7 15 ఉదయగానము (వి) 7 30 పిల్లల కార్యక్రమం తమిళమున 8 (ఎ) వరకు 10-10 నుండి 12 15 వరకు క్రికెటు సమీక్ష

మ॥ 1 (ఎ) వరకు 1 40 వీణా సంగీతం (వి) 1 50 తెలుగువారి వా॥ 2 క్రికెటు సమీక్ష

సా॥ 5-30 (ఎ) వరకు 6 15 పాటుం సంగీతం (వి) 6-30 గ్రామసీమల కార్యక్రమం 7 తెలుగువారి వా॥ 7-15 గ్రామసీమల కార్యక్రమం 7-30 (ఎ) వరకు 7-45 దమయంతి వరలాజా 8-15 ఎం కె గోవిందరాజ భాగవతర్ 9 (ఎ) వరకు 9 45 గ్రోకరు కోరిన పాటలు (వి) 10 30 ముగింపు

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగువారి వా॥ 7-15 తెలుగు హిందీలో వేద కార్యక్రమ సమీక్ష 7 20 యం కృష్ణమూర్తి 7-50 గేయమాల (వి) 8 అంగ్లమువారి వా॥ 8 15 ఎస్ పి వరదాచారియం (వి) 8-30 అం